VISALAANDHRA Phone No. 5301 ఉదయం ★ ★ Regd No. 203

విశాలాంధ్ర	ఏజంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు. 4.62	రు. 5.00
3 నెలలకు	13.86	15.00
6 నెలలకు	27.72	30.00
సంవత్సరమునకు	44.35	48.00

దినపత్రిక 15 పైసలు
ఆదివారం సంచిక 13 పైసలు
చందావివరాలు

విశాలాంధ్ర

సంపుటి 21 సంచిక 136
విజయవాడ 11-8-71 బుధవారం
6 పేజీలు 15 పై.

INFORMA
ANDHRA PRADESH
DERABAD

203663

అంధులచే పర్వతారోహణ

టోక్యో, ఆగస్టు 10

4,456 అడుగుల ఎత్తుగల ఫుజి పర్వతాన్ని నిన్న అంధులైన ముగ్గురు పురుషులు, ఇద్దరు మహిళలు అధిరోహించారు.

జర్మన్ దేశస్థుడైన షెఫర్డ్ డాగ్ సహాయంతో వీరు ఈ పర్వతాన్ని అధిరోహించారు.

భారత సోవియట్ ఒప్పందానికి ఉభయ శాసనసభల ఆమోదం

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, ఆగస్టు 10

భారత్-సోవియట్‌ల మధ్య కుదిరిన మైత్రి, శాంతి, సహకారాల ఒప్పందాన్ని రాష్ట్ర ఉభయ శాసనసభలు ఏకగ్రీవంగా ఆమోదించాయి.

శాసనసభలో కమ్యూనిస్టు పక్ష నాయకులు శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు, సభ్యులు శ్రీ పూల సుబ్బయ్య తీసుకవచ్చిన తీర్మానాన్ని తీసుకున్నారు ప్రశ్నోత్తరాల సమయం ముగియగానే [illegible]

ఈ చారిత్రాత్మకమైన ముఖ్యఘటనపై అన్ని పార్టీల సభ్యులు తమ తమ అభిప్రాయాలను వ్యక్తం చేయవలసియున్నందున సభా నిబంధనలలోని 51 వ నిబంధన క్రింద ఈ తీర్మానాన్ని చర్చకు తీసుకోవలసి వున్నానని స్పీకర్ శ్రీ బి. వి. సుబ్బారెడ్డి తెలిపారు.

భారత - సోవియట్ యూనియన్ ప్రభుత్వాల మధ్య నిన్న కుదిరిన భారత - సోవియట్ మైత్రి, సహకార ఒప్పందం పట్ల ఈ సభ తన హర్షాన్ని వ్యక్తం చేస్తున్నది. ఈ ఒప్పందానికి హృదయపూర్వక స్వాగతాన్ని ఈ సభ తెలుపుతున్నది అని ఆ తీర్మానంలో ఉంది.

ఈ తీర్మానానికి సభలో అన్ని రాజకీయ పార్టీల తోడ్పాటు లభించినందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి తన కృతజ్ఞతను వ్యక్తం చేశారు.

భారత సమైక్యతకు, సార్వభౌమాధిపత్యంపై దురాక్రమణకు పూనుకునే వారి ఉద్దేశాలను నిరోధించేదిగా ఈ ఒప్పందం ఉంటుందని ఆయన అన్నారు.

ఈ ఒప్పందం వలన సత్పరిణామాలుంటాయి, ప్రపంచ శాంతికి, ప్రత్యేకించి ఈ ప్రాంతంలో శాంతికి ఈ ఒప్పందం బ్రహ్మాండంగా దోహదం చేస్తుందని శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

ప్రధాని, విదేశాంగ మంత్రి అత్యంత ప్రశంసనీయమైన పద్ధతిలో ఈ వ్యవహారాన్ని నిర్వర్తించారు. సభ ప్రశంసలను వారికి అందచేయవలసిందిగా స్పీకరును ఆయన కోరారు.

శాంతి సంరక్షకుడు

శాంతి సంరక్షకునిగా తన చరిత్రాత్మకమైన పాత్రను నిర్వర్తించడానికి సోవియట్ యూనియన్ చొరవ తీసుకున్నదని కమ్యూనిస్టుపక్ష నాయకులు శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు అన్నారు.

చైనా అవకాశవాద ప్రవర్తన, అమెరికా సామ్రాజ్యవాదుల కుట్రలు, [illegible], పాకిస్థాన్, చైనాల సంకుచిత, స్వార్థపర ఉద్దేశాలను ప్రస్తావిస్తూ దేశ భద్రతకు, ప్రత్యేకించి తూర్పు సరిహద్దులలో బంగ్లాదేశ్ పరిస్థితి దృష్ట్యా సరిహద్దుల రక్షణకు విశ్వసనీయమైన గ్యారంటీని ఈ ఒప్పందం ఇస్తున్నది.

ఈ ఒప్పందం హిమాలయాల కన్నా అభేద్యమైన కవచమని శ్రీ రాజేశ్వరరావు అభివర్ణించారు.

సంపూర్ణ ఒప్పందం

పరస్పర సహకారానికి సంబంధించిన అన్ని అంశాలతో యిమిడి ఉన్న సంపూర్ణ ఒప్పందం యిది అని ఇండిపెండెంటు సభ్యులు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అన్నారు.

భారత్‌కు సంబంధించి బంగ్లాదేశ్ పోరాటానికి సంబంధించి, చైనా వైఖరి పట్ల ఆయన తన విచారాన్ని వ్యక్తం చేశారు. భారత్‌తో యేదో ఒకరకమైన ఒప్పందం చేసుకొనేటట్లుగా చైనాను ఒప్పందానికి భారత్ చొరవ తీసుకోవాలని, అప్పుడు లెనిన్ ఆశించినట్లుగా ఆసియా వ్యవహారాలలో సోవియట్ యూనియన్, భారత్, చైనాలు ప్రధానమైన పాత్రను నిర్వర్తించగలవని శ్రీ వావిలాల అన్నారు.

ఈ ఒప్పందం పట్ల హర్షాన్ని వ్యక్తం చేస్తూ ఇరుగుపొరుగువారితో కూడ ఇలాంటి ఒప్పందాలను చేసుకోవాలని తెలంగాణా ప్రజాసమితి నాయకులు శ్రీ నూకల రామచంద్రారెడ్డి సూచించారు.

క్లిష్టమైన సవాళ్లను ఎదుర్కొంటూ భారత్‌కు సన్నిహితులు కనుపించవలసిన తరుణంలో ఈ ఒప్పందం జరిగిందని శ్రీ రత్నసభాపతి (స్వతంత్ర) అన్నారు.

ఈ ఒప్పందానికి శ్రీ కోన ప్రభాకరరావు (సిండికేట్) తమ పార్టీ హృదయపూర్వక తోడ్పాటును వ్యక్తం చేశారు. మన అలీన విధానాన్ని పునఃపరిశీలించాలని ఆయన అన్నారు.

మార్క్సిస్టుపార్టీ హర్షం

ఈ ఒప్పందాన్ని మార్క్సిస్టు పార్టీ సభ్యులు శ్రీ ఆర్. సత్యనారాయణ రాజు హర్షించారు. కనీసం యిప్పుడైనా బంగ్లాదేశ్‌ను గుర్తించడానికి భారత ప్రభుత్వం సాహసోపేత చర్య తీసుకుంటుందనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

ఈ ఒప్పందం ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ దౌత్య విజయమని శ్రీ జి. వెంకటరెడ్డి (కాం) అన్నారు.

అక్కరకు వచ్చిన చుట్టం

ఆగస్టు 9 మన దేశ చరిత్రలో చాలా ప్రధానమైంది. ఆగస్టు 9 ననే క్విట్ ఇండియా ఉద్యమం ప్రారంభమై అంతర్జాతీయంగా పేరుపొందింది మళ్ళీ అదే నాడు ఈ ఒప్పందం ఆగస్టు 9 ననే జరిగింది. మనకు అక్కరకురాని చుట్టాలు చాలా మంది ఉన్నారు. అయితే అక్కరకు వచ్చే చుట్టం సోవియట్ యూనియన్ ఒకటేనని, ఈ ఒప్పందం ద్వారా రుజువు అవుతున్నదని శ్రీ బెజవాడ పాపిరెడ్డి (ఇండి) ప్రశంసించారు.

శాసనమండలి

భారత్ సోవియట్ యూనియన్‌ల మధ్య కుదిరిన మైత్రి, శాంతి, సహకారాల ఒప్పందాన్ని రాష్ట్ర శాసన మండలి నేడు ఏకగ్రీ

(మిగతా 5వ పేజీలో)

విశాలాంధ్ర

(రాజకీయ వారపత్రిక)

ఆగస్టు 15: రాష్ట విద్యార్థి ఫెడరేషన్ 31 వ మహాసభ ప్రత్యేక సంచిక

16 పేజీలు వెల. 30 పైసలు

కొన్ని విశేషాలు

- గుంటూరు మహాసభ నుంచి విజయవాడ మహాసభ వరకు ఉద్యమ సమీక్ష — శ్రీ [illegible]
- సామాజిక విప్లవం - విద్యార్థులకర్తవ్యం — శ్రీ సుధాకర రెడ్డి
- పోరాటాలద్వారానే సమస్యల పరిష్కారం — శ్రీ కొల్లి నాగేశ్వరరావు
- సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంలో విద్యార్థి ఫెడరేషన్ పాత్ర — వరకాల పట్టాభిరామారావు
- భారత స్వాతంత్ర్యోద్యమము-అక్టోబరు విప్లవము
- బంగ్లాదేశ్ పై రెండు కవితా సంకలనాలు: రెండు దృక్పథాలు
- ఇంకా కథలు, వార్తావళి, అర్థశాస్త్ర పాఠాలు, [illegible] వగైరా...

ఏజెంట్లు వెంటనే తమఆర్డర్లను పంపాలి.

— మేనేజరు.

ప్రదేశ్ రిక్షా డ్రైవర్స్ కన్వెన్షన్

ఈనెల 14 వ తేదీ విజయవాడలో

విజయవాడ, ఆగస్టు 10

ఆంధ్రప్రదేశ్ రిక్షా డ్రైవర్స్ కన్వెన్షన్ ఈ నెల 14వ తేదీ శనివారం ఉదయం 9 గంటలకు విజయవాడ కొత్తపేటలోని లెనిన్ భవన్‌లో జరుగుతుంది.

ప్రదేశ్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కోళ్ళభట్ల హాజరవుతారు.

రాష్ట్రంలోని అన్ని పట్టణాల నుండి, రిక్షా కార్మిక ప్రతినిధులు హాజరుకావాలని, ప్రదేశ్ రిక్షా డ్రైవర్ల సంఘం కన్వీనర్ శ్రీ అంబళ్ళ సూర్యారావు కోరుతున్నారు.

ఏ.పి.టి.యు.సి. విజ్ఞప్తి

ఈనెల 14వ తేదీ విజయవాడలో జరుగనున్న ప్రదేశ్ రిక్షా డ్రైవర్స్ కన్వెన్షన్‌లో, ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ పట్టణాలలోని రిక్షా కార్మిక ప్రతినిధులంతా పాల్గొని జయప్రదం చేయవలసిందిగా ఏ. పి. టి. యు. సి. అధ్యక్షులు శ్రీ కోళ్ళభట్ల సత్యనారాయణ నేడొక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశంలో రిక్షా కార్మికులు ఎదుర్కొంటున్న ముఖ్యసమస్యలన్నీ చర్చింపబడతాయి.

డ్రైవర్లకు కొత్త లైసెన్సులు, అధిక బాడుగల ధరల తగ్గింపు, అందరికీ రిక్షాలు అదేవిధంగా ఇతర అంశాలు చర్చింపబడతాయి.

సాహసోపేత చర్యలకు వీలుకల్పించే ఒప్పందం

లోక్‌సభలో కమ్యూనిస్టు సభ్యులు శ్రీ హిరేన్‌ముఖర్జీ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, ఆగస్టు 10

నిన్న భారత్ - సోవియట్ దేశాలు కుదుర్చుకున్న శాంతి, మైత్రి ఒప్పందం మూలంగా, జాతీయ, అంతర్జాతీయ సమస్యల విషయమై సాహసోపేతమైన చర్యలు తీసుకోడానికి భారత ప్రభుత్వానికి అవకాశం కలుగుతున్నదని కమ్యూనిస్టు సభ్యులు శ్రీ హిరేన్ ముఖర్జీ యీరోజు లోక్‌సభలో ఉద్ఘాటించారు.

భారత్-సోవియట్ ఒప్పందంపై జరిగిన చర్చలో పాల్గొంటూ ఆయన పై విధంగా అన్నారు.

ఈ ఒప్పందం పత్రాలపై సంతకం చేయడం ద్వారా భారతదేశం "తానిన్నాళ్ళుగా కలలుగన్న నవశకంలో" అడుగిడుతున్నదని ఆయన ఉద్ఘాటించారు.

స్వాతంత్ర్యం సిద్ధించినప్పటి నుంచి సోవియట్ యూనియన్ భారతదేశానికి అన్ని రంగాల్లోనూ సహాయం అందచేస్తున్న విషయాన్ని ప్రస్తావిస్తూ, పశ్చిమ సామ్రాజ్యవాద దేశాలు భారతదేశాన్ని ఇరుకున పెట్టిన ప్రతి సందర్భంలోనూ సోవియట్ యూనియన్ మాత్రమే భారతదేశానికి సాయపడిందని, అందువల్ల అన్నివేళలా అది మన మిత్రదేశంగా నిల్చిందని శ్రీ హిరేన్ అన్నారు.

మనం ఎవరినైతే విశ్వసిస్తామో వారితో మాత్రమే మైత్రి నెరపడం సాధ్యమని ఆయన అన్నారు.

అమెరికా, బ్రిటన్ లాంటి అగ్రరాజ్యాలు బంగ్లాదేశ్ విముక్తి యోధులకు ఏమాత్రం సాయం చేయలేదని వివరిస్తూ, బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని భారత ప్రభుత్వం వెంటనే గుర్తించాలని శ్రీ హిరేన్ విజ్ఞప్తి చేశారు.

వర్ధమాన దేశాల ప్రయోజనాలకు వ్యతిరేకంగా ప్రవర్తించే దేశాలకు ఈ ఒప్పందం హెచ్చరిక వంటిదని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ మాలవీయ వ్యాఖ్యానించారు.

డి. యం. కె. నాయకుడు శ్రీ మనోహరన్ భారత్-సోవియట్ ఒప్పందంపట్ల హర్షం వ్యక్తం చేశారు.

భారతదేశం వడిదుడుకుల సమయంలో సరైన నిర్ణయం తీసుకున్నదని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ దయాళ్ శర్మ వ్యాఖ్యానించారు.

ముఖ్యంగా పాక్ దురాక్రమణ పథకాలను నిరోధించడానికి ఈ ఒప్పందం బలంగా ఉపయోగపడుతుందని ఆయన అన్నారు.

ఇది సైనిక ఒప్పందమని ఆరోపిస్తున్న

(మిగతా 5వ పేజీలో)

పశ్చిమ బెంగాల్లో

నక్సలైట్ ఖైదీలపై అమానుష హత్యాకాండ

లోక్ సభలో హిరేన్ ముఖర్జీ ప్రభుత్వ విమర్శ

న్యూఢిల్లీ, ఆగస్టు 10

పశ్చిమబెంగాల్‌లో జైళ్ళలో వున్న నక్సలైట్. ఖైదీలపై ప్రభుత్వం కావాలని కాల్పులు జరుపుతూ, వారిని పొట్టన పెట్టుకుంటూందని నేడు లోక్‌సభలో కమ్యూనిస్టు సభ్యులు శ్రీ హిరేన్‌ముఖర్జీ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు.

యువకులుగా వున్న నక్సలైట్, ఉగ్రవాద ఖైదీలను భౌతికంగా రూపుమాపాలని ప్రభుత్వం అభిప్రాయ పడుతుందా అని శ్రీ హిరేన్ ప్రశ్నించారు.

పశ్చిమ బెంగాల్ జైళ్లలో పలుచోట్ల కాల్పులు జరిపిన ఆరు సంఘటనలను ప్రస్తావిస్తూ శ్రీ హిరేన్, ఒక పథకం ప్రకారం ఖైదీలను పొట్టన పెట్టుకునేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తూందన్నారు. ఈ కాల్పులపై సమగ్రమైన దర్యాప్తు జరిపించాలని ఆయన

(మిగతా 5 వ పేజీలో)

విశాలాంధ్ర పాఠకులకు సదవకాశం

1-8-71 నుంచి 30-9-71 లోగా దినపత్రికకు, వారపత్రికకు సంవత్సర చందా చెల్లించువారికి 20 శాతం తగ్గింపు యివ్వబడుతుంది.

దినపత్రిక సంవత్సర చందా

ఏజెంటుద్వారా రు. 44-35
పోస్టుద్వారా రు. 48-00

వారపత్రిక సంవత్సర చందా

ఏజెంటుద్వారా } రు. 9-60
పోస్టుద్వారా }

పై తెలిపిన గడువులో యీ క్రింది అడ్రసుకు పైకము చెల్లించిన చందాదార్లకే యీ తగ్గింపు సౌకర్యం వర్తింపబడుతుంది.

మేనేజరు : 'విశాలాంధ్ర'
విజయవాడ-4.

రాజ్యసభలో రాజ్యాంగ సవరణ బిల్లు ప్రతిపాదన

న్యూఢిల్లీ, ఆగస్టు 10

రాజ్యాంగం (24 వ) సవరణ బిల్లుపై రాజ్యసభలో చర్చ ప్రారంభమయింది. చర్చ ప్రారంభం కాగానే కాంగ్రెసుసభ్యులు హర్షం ప్రకటించగా, స్వతంత్ర, జనసంఘ్ సభ్యులు అభ్యంతరాన్ని చెప్పారు.

బిల్లును న్యాయశాఖమంత్రి శ్రీ హెచ్. ఆర్. గోఖలే ప్రవేశపెడుతూ రాజ్యాంగంలోని ఏ విభాగాన్నైనా సవరించేందుకు పార్లమెంటుకు వున్న సర్వసత్తాక అధికారాన్ని పునరుద్ఘాటించటమే బిల్లు ఉద్దేశమన్నారు.

అభివృద్ధికి వస్తున్న ఆటంకాలను తొలగించేందుకు రాజ్యాంగాన్ని సవరించాలని సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు యిచ్చిన నిశ్చితమైన తీర్పును అమలుపరిచేందుకే బిల్లును ప్రవేశపెట్టడం జరుగుతుందన్నారు.

బిల్లు దేశ చరిత్రలో నూతనాధ్యాయాన్ని తెరుస్తుందని ఆయన పేర్కొన్నారు.

పార్లమెంటు ఉభయ సభలు అత్యున్నతమైనవి. అందువలన ప్రజల కొరకు జరిగే అభివృద్ధికి రాజ్యాంగంలోని ఏ అడ్డుకట్టీ కూడ

(మిగతా 5వ పేజీలో)

కెన్నెడీచే శరణార్థుల శిబిరాల సందర్శన

కలకత్తా, ఆగస్టు 10

బంగ్లాదేశ్ శరణార్థుల శిబిరాలను అమెరికా సెనెటర్ కెన్నెడీ నేడు సందర్శించారు.

కలకత్తా పరిసరాలలోని శిబిరంవద్దకు ఆయన రాగానే వేలాదిమంది శరణార్థులు 'జై బంగ్లాదేశ్' 'కెన్నడీ జిందాబాద్' 'షేక్ ముజిబ్ జిందాబాద్' అని నినాదాలు చేశారు.

ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని, యాహ్యాఖాన్‌కు సహాయం చేయటమంటె హత్యాకాండను తోడ్పడమేనని కూడా నినాదాలు చేశారు.

5 వ శిబిరంలో కెన్నెడీకి పరిస్థితిని మేజర్ ఎస్. కె. దేవ్ వివరించారు.

శిబిరాలలో రాజకీయ కార్యకలాపాలేవీ లేవని ఆయన తెలిపారు.

ముజిబూర్ ప్రాణాన్ని రక్షించవలసింది గాను, ప్రజాస్వామ్యాన్ని రక్షించవలసింది గాను కెన్నెడీని ముజిబుర్ రహ్మాన్ ప్రెస్ కార్యదర్శి బాద్లా కోరారు. బంగ్లాదేశ్ మేధావులను కలుసుకుంటానని కెన్నెడీ హామీ యిచ్చారు.

అమెరికా [illegible] సంస్థ నడుపుతున్న ఆస్పత్రిని కూడా ఆయన సందర్శించారు.

బంగ్లాదేశ్‌లో మామూలు పరిస్థితులు నెలకొంటే తాము తిరిగి వెళతామని కెన్నెడీకి శరణార్థులు చెప్పారు.

సహకారసంస్థల పని తీరుపై శాసనసభ కమిటీ

కమ్యూనిస్టు సభ్యులు శ్రీ పూల సుబ్బయ్య డిమాండ్

హైదరాబాద్, ఆగస్టు 10

సహకార సంస్థల పనితీరును సమీక్షించి, కీలకమైన యీ రంగం ఎదుర్కొంటున్న రుగ్మతల నివారణ చర్యలు సూచించేందుకు శాసనసభ కమిటీని నియమించాలని కమ్యూనిస్టు సభ్యులు శ్రీ పూల సుబ్బయ్య యీరోజు శాసనసభలో డిమాండ్ చేశారు.

సహకారశాఖ పద్దులపై చర్చలో పాల్గొంటూ రాష్ట్రంలోని అత్యధికభాగం సహకార సంస్థలు పెద్దవారికే, బలహీనవర్గాలకు బొత్తిగా లాభాలు కల్పించని విధంగా పనిచేస్తున్నాయని ఆయన విమర్శించారు.

గ్రామీణ ఆర్థిక రంగంలో ఎవరి పట్టునైతే తొలగించే ఉద్దేశంతో కోఆపరేటివ్ ఉద్యమం ఉద్దేశించబడిందో, ఆ స్వార్థపర, దోపిడీవర్గాల ఆధిపత్యం క్రిందనే ఇంకా సహకార సంస్థలున్నాయన్నారు.

అంబాడీలు, చెంచులు వంటి బలహీన వర్గాలతో ఏర్పడ్డ నాయకత్వాన ప్రస్తుత నిబంధనల క్రింద ఏర్పడిన సహకారసంస్థలు వారిలో ఉత్సాహాన్ని కలిగించటంలో విఫలమయ్యాయన్నారు. మొత్తం కోఆపరేటివ్ సొసైటీల స్వరూపాన్ని, నిబంధనలను పకడ్బందీగా క్రమబద్ధం చేసేందుకు మౌలికమైన సవరణలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

సిండికేట్ సభ్యులు శ్రీ కోన ప్రభాకరరావు చర్చను ప్రారంభిస్తూ సహకార సంస్థల పనిలో అధికార పార్టీ జోక్యం చేసుకుంటున్నదని విమర్శించారు. విధుల దుర్వినియోగానికి బాధ్యులైన వారిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని అన్నారు.

చెక్కుల ద్వారా కోఆపరేటివ్ సొసైటీలలో డబ్బును చెల్లించాలని ఇండిపెండెంట్ సభ్యులు శ్రీ టి. సి. రాజన్ సూచించారు.

మరో ఇండిపెండెంటు సభ్యులు శ్రీ ప

(మిగతా 5 వ పేజీలో)

317 మంది పాక్ సైనికుల వధ

విముక్తి యోధుల దాడుల్లో

ముజిబ్‌నగర్, ఆగస్టు 10

బంగ్లాదేశ్‌లోని వివిధ రంగాలలో గత వారం రోజులుగా విముక్తియోధులు జరిపిన దాడులలో 317 మంది పాక్ సైనికులు హతమైనట్లు 105 మంది గాయపడినట్లు తెలుస్తున్నది.

విముక్తియోధులు 3 వంతెనలను, 5 బోట్లను, 2 పంపుసెట్లను ధ్వంసం చేశారని, విద్యుత్ సరఫరా చేసే 8 పైలాన్‌లను పేల్చివేశారని అధికార వార్తలద్వారా తెలుస్తున్నది.

పాక్ సైనికులకు చెందిన [illegible] 11 [illegible] విముక్తి యోధులు స్వాధీనం చేసుకున్నారు.

తాజావార్త

న్యూఢిల్లీ, ఆగస్టు 10

ఢాకాలోని భారత్ దౌత్య సిబ్బందిని, కలకత్తాలోని పాక్ దౌత్య సిబ్బందిని ఈ నెల 18 వ తేదీన ఒకే సమయంలో తమ తమ స్వదేశాలకు తరలించటం జరుగుతుంది.

స్నేహ సౌధ నిర్మాణానికి మైత్రీ ఒప్పందం మకుటం

—గ్రోమికో అభిభాషణ

న్యూఢిల్లీ, ఆగస్టు 9

ఇటుకపై ఇటుక పేర్చుకుంటూ స్నేహ సౌధ నిర్మాణానికి రెండు దేశాలు చేసిన ప్రయత్నాల తారాస్థాయి భారత్ - సోవియట్‌లు సంతకం చేసిన శాంతి, మైత్రి, సహకార ఒప్పందమని సోవియట్ విదేశాంగ మంత్రి ఆంద్రీ గ్రోమికో నేడిక్కడ అన్నారు.

శాంతి సాధనకు బ్రహ్మాండమైన ముందడుగుగా మెజారిటీ దేశాలు, రాజనీతిజ్ఞులు హర్షించాలని ఆయన పేర్కొన్నారు.

విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ ఏర్పాటుచేసిన విందులో గ్రోమికో ప్రసంగించారు.

ఒప్పందం ఎవరికి వ్యతిరేకంగాచేయలేదు అని గ్రోమికో అన్నారు.

ఒప్పందం పట్ల భారత దేశంలో హర్షం వెలిబుచ్చారని సోవియట్ యూనియన్ కేంద్ర కమిటీకి, నాయకత్వానికి తెలియ చేస్తానని అన్నారు.

ఒప్పందం సన్నిహిత సంప్రదింపులకు, మరింత సహకారానికి దారి తీయగలదనే ఆశాభావాన్ని వెలిబుచ్చారు.

రెండుదేశాలమధ్య మరింత పటిష్టమైన సహకారానికి గట్టి పునాదిని ఒప్పందం వేస్తుంది.

శాంతికి వచ్చే ప్రమాదాన్ని తొలగించి, ఆసియా ప్రాంతంలో శాంతిని కాపాడుతుందని అని వివరించారు.

విందులో పాల్గొన్న వారిలో ఆర్థిక మంత్రి వై. బి. చవాన్, రక్షణ మంత్రి జగజీవన్‌రామ్, ఆహార మంత్రి ఫక్రుద్దీన్ అలీ అహ్మద్, ఉక్కు మంత్రి మోహన్ కుమార మంగళం, ప్రణాళికా మంత్రి సి. సుబ్రహ్మణ్యం, కార్మికమంత్రి ఆర్. కె. ఖాడిల్కర్, విదేశీ వాణిజ్య మంత్రి యల్. యన్. మిశ్రాలు వున్నారు.

పాక్‌కు వెళ్ళే ఉద్దేశంలేదు

గ్రోమికో ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 10

పాకిస్తాన్‌లో పర్యటించే కార్యక్రమం లేదని సోవియట్ విదేశాంగమంత్రి ఆంద్రీ గ్రోమికో నేడిక్కడ ప్రకటించారు.

ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీతో రెండు గంటల పాటు చర్చలు జరిపిన అనంతరం విలేకరులతో గ్రోమికో మాట్లాడారు. ప్రధాన మంత్రిని గ్రోమికో కలుసుకోవటం యిది రెండవసారి.

తమదేశంలో పర్యటించవలసిందిగా పాకిస్తాన్ ప్రభుత్వ ఆహ్వానం పై వ్యాఖ్యానించవలసిందిగా విలేకరులు గ్రోమికోను కోరారు. తనకు అటువంటి ఆహ్వానం రాలేదని గ్రోమికో సమాధానమిచ్చారు.

ప్రతికుటుంబంలోనూ ఒకరికి ఉపాధి కల్పనా పథకం

హైదరాబాద్, ఆగస్టు 10

ప్రతి కుటుంబంలోనూ ఒక సభ్యునికి ఉపాధి కల్పించే పథకాన్ని రాష్ట్రప్రభుత్వం అమలుపరుస్తున్నదని కార్మిక శాఖ మంత్రి జి. సంజీవరెడ్డి ఈ రోజు శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో వెల్లడించారు.

శ్రీ వేమయ్య అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఆయన పై విషయం తెలిపారు.

ఈ విషయంలో ఆస్తి లేనివారికి ఎక్కువ ప్రాముఖ్యం యివ్వబడుతుందని ఆయన తెలిపారు.

ఇళ్ళ నిర్మాణం విషయంలో

ప్రి-ఫాబ్రికేటెడ్ పద్ధతిపై ఇండ్లనిర్మించడానికి కేంద్రం ఒక పథకాన్ని ఆమోదిస్తూ నిర్ణయం తీసుకున్నవిషయం రాష్ట్రప్రభుత్వానికి తెలియదని గృహనిర్మాణశాఖ మంత్రి శ్రీ రాజా నరసింహ ఈ రోజు శాసనసభలో తెలిపారు. శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఆయన పై విషయం తెలిపారు.

అయితే ప్రి-ఫాబ్రికేటెడ్ పద్ధతిలో ఇండ్ల నిర్మించడానికి రాష్ట్రంలో ఫ్యాక్టరీ ఏర్పాటు చేసేందుకు అవకాశాలను గూర్చి పరిశీలించవలసిందిగా కేంద్రం విజ్ఞప్తి చేసినట్లు ఆయన తెలిపారు.


సుధాశ్రీ ఆర్ట్ పిక్చర్స్
అదృష్ట జాతకుడు
నిర్మాత-దర్శకుడు: కె. హేమాంబరధరరావు
ఓరేముష్టీ! స్పెన్సర్ సోడా కావాలా? మరి- విస్కీ వద్దా?
అదినువ్వుతాగాలి ఇడియట్! నాకు ఐస్ కూడా పట్రా!
NAVRANG
Geethu

డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఎంప్లాయిమెంట్ & ట్రైనింగ్
(మినిస్ట్రీ ఆఫ్ లేబర్, ఎంప్లాయిమెంట్ అండ్ రిహాబిలిటేషన్)
సెంట్రల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజి

ప్రకటన నెం. 13/7/71

ఈ క్రింద తెలియపరచిన పోస్టులకు దరఖాస్తులు 20.8-1971 వరకు కోరబడుచున్నవి. దరఖాస్తు ఫారముల కొరకు అభ్యర్థులు వారి పేర్లను రిజిష్టరు చేయించిన ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజినుండి పొందిగాని లేదా కాపీ చేసిగాని నిర్ణీత ఫారములో దరఖాస్తులు పెట్టాలి. ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజిద్వారా రాని దరఖాస్తులు అంగీకరించబడవు. ప్రభుత్వ సర్వీసులలో ఉన్న దరఖాస్తుదారులు వారి దరఖాస్తులను సెంట్రల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజి 2ఎ/3, కుందన్ మాన్షన్, అసఫ్ ఆలీ రోడ్, న్యూఢిల్లీ వారికి ప్రాపర్ ఛానల్ ద్వారా పంపాలి. దీని విషయంలో అడ్వాన్సు కాపీలుగాని, ఉత్తర ప్రత్యుత్తరాలుగాని జరపబడవు. షెడ్యూలు కులములు జాతులు అభ్యర్థులు కేంద్ర ప్రభుత్వ సంస్థలచేత ఇంటర్వ్యూకు పిలువబడినపుడు వారికి రూల్సును అనుసరించి ప్రయాణపు ఖర్చులు ఇవ్వబడును. ఈ అభ్యర్థుల గరిష్టవయోపరిమితి విషయంలో 5 సంవత్సరాలవరకు సడలించబడును. మరియు మాజీ సైనికుల విషయంలో రూల్సులో నిర్ణయించిన ప్రకారం సడలింపులుండును. ఒక్కొక్క పోస్టుకు వేర్వేరు దరఖాస్తులు పెట్టాలి

1. ఒక ఎరక్షన్ ఇంజనీర్: జీతం రు. 450-575. వయస్సు 45 సంవత్సరాలు లోపు. అర్హతలు: గుర్తింపబడిన యూనివర్శిటీ లేక ఇన్‌స్టిట్యూషన్ నుండి మెట్రిక్యులేషన్ లేక సమానమైనది. ఇండియన్ బాయిలర్స్ చట్టం క్రింద కాంపిటెన్సీ ఫస్ట్‌క్లాస్ సర్టిఫికేటు. ఈ క్రిందివాటిలో ఎరక్షన్, ఆపరేషన్ మరియు నిర్వహణలో బాధ్యతగల సూపర్‌వైజరీ పోస్టులో అయిదు సంవత్సరాల సర్వీసుతో 10 సంవత్సరాల అనుభవం: 500 పౌన్లకు తక్కువకాని వ్యక్తిగత శక్తితో యాంత్రికృతంగా ఫైర్ చేయబడే వాటర్ ట్యూబ్ బాయిలర్ 500 కిలోవాట్లకు తక్కువకాని వ్యక్తిగత శక్తి కలిగిన కండెన్సర్లు ఇతర ఆక్సిలరీతో కూడిన స్టీమ్ టర్బో జనరేటర్లు

కావలసినది: గుర్తింపబడిన యూనివర్శిటీ లేక ఇన్‌స్టిట్యూట్‌నుండి మెకానికల్ లేదా ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో డిగ్రీ లేదా డిప్లొమా.

2. నాలుగు ఎరక్టర్స్ (ఒకటి షెడ్యూలు కులములకు)

జీతము: రు. 250-425. వయస్సు 25-35 సంవత్సరాలు. అర్హతలు: డ్రాయింగ్స్ చదువుటలోను, పని చేయుటలోను కనీసం 8 సంవత్సరాలు అనుభవం కలిగి ఉండాలి. దానిలో (ఎ) స్టీమ్ టర్బయిన్స్, (బి) వాటర్ ట్యూబ్ బాయిలర్స్ ప్లాంట్ అండ్ ఆక్జిలరీ ఎక్విప్‌మెంట్‌లలో ఎరక్షన్ మరియు నిర్వహణలలో మూడు సంవత్సరాలు గడపాలి. బాయిలర్ సర్టిఫికేటు ప్రాధాన్యత (సి) హెచ్. టి. అండ్ యల్. టి. స్విచ్‌గేర్ ప్రొటెక్టివ్ రిలేలు, ట్రాన్స్‌ఫార్మర్స్ మొదలగునవి హెచ్. టి. కేబుల్ జాయినింగ్ పనితో చేయగల్గి ఉండాలి. ఎలక్ట్రికల్ సూపర్‌వైజర్ కాంపిటెన్సీ సర్టిఫికేట్ ప్రాధాన్యత. (డి) డీసెల్ జనరేటింగ్ కెపాసిటీ 300 కిలోవాట్లు తక్కువ ఉండరాదు.

3. మూడు సీనియర్ ఎరెక్టర్లు; (ఒకటి షెడ్యూలు కులములకు, జీతం; రు 320-530. వయస్సు; 21-40 సంవత్సరాలు. అర్హతలు; 12 సంవత్సరాల అనుభవం. దానిలో (ఎ) స్టీమ్‌టర్బైన్ కండెన్సింగ్ ప్లాంటు, అగ్జిలరీస్ (బి) వాటర్ ట్యూబ్ బాయిలర్ ప్లాంట్, మౌంటింగ్స్. అగ్జిలరీస్/ బాయిలర్ సర్టిఫికేటు తప్పక ఉండాలి) (సి) హెచ్. టి. & యల్. టి. స్విచ్‌గేర్, ప్రొటెక్టివ్‌రిలేస్. ట్రాన్స్‌ఫార్మర్స్ మొదలగునవి. హైటెన్షన్ సిస్టంలో పనిచేయుటకు ఎలక్ట్రికల్ సూపర్‌వైజర్ కాంపిటెన్సీ సర్టిఫికేటు తప్పక ఉండాలి. (డి) 500 కిలోవాట్లకు తక్కువ లేకుండా కెపాసిటీ కల్గిన డీజల్ జనరేటింగ్ సెట్స్‌లో తనే స్వంతంగా పనిచేయుటకు ప్రిపేర్ అయి తనే స్వంతంగా ఛార్జి తీసుకో గలిగి వుండాలి. వీటన్నిటికి ఎరక్షన్, డిస్‌మేంటిలింగ్, ఆపరేటింగ్, నిర్వహణలో ఏడు సంవత్సరాలు గడిపి ఉండాలి ఇంజనీరింగ్‌లో డిప్లొమా ప్రాధాన్యత.

4 ఒక అస్సిస్టెంట్ కెమేరామన్: జీతం. 130-300. వయస్సు 35 సంవత్సరాలు లోపు అర్హతలు మెట్రిక్యులేషన్ లేక సమానమైనది. పేరొందిన సంస్థ లేక ప్రెస్‌లో ప్రాసెస్ కెమెరా ఆపరేషన్‌లో మూడు సంవత్సరాల అనుభవం,

5. ఒక ఆర్టిస్ట్-కం-కెమేరామన్: జీతం రు. 210-425. వయస్సు 35 సంవత్సరాలు లోపు. అర్హతలు i) మెట్రిక్యులేషన్ లేక దానికి సమానమైనది. ii) గుర్తింపబడిన ఇన్‌స్టిట్యూట్‌నుండి కమ్మర్షియల్ ఆర్టులో డిప్లొమా లేక ఆల్ ఇండియా కౌన్సిల్, టెక్నికల్ ఎడ్యుకేషన్ లేక సమానమైనదానితో ఆర్టుకొరకు నిర్వహించబడిన నేషనల్ ఇంటర్ మీడియేట్ పరీక్షలో సర్టిఫికేటు, iii) కమ్మర్షియల్ ఆర్టు స్టూడియోలో రెండు సంవత్సరాల అనుభవం. కావలసినది: ప్రాసెస్ కెమెరా నిర్వహణలో అనుభవం, మరియు ఫోటో లితో ప్రెస్‌లో ప్రాక్టికల్ అనుభవం.

6. ఒక ఐ బి.యం. ఆపరేటర్; జీతం రు. 175-240 వయస్సు 35 సంవత్సరాలలోపు. అర్హతలు: గుర్తింపబడిన యూనివర్శిటీ/బోర్డు నుండి కనీసం మెట్రిక్యులేషన్ లేక దానికి సమానమైనది. మెకానిజం నాలెడ్జి నిముషానికి 40 మాటల టైపింగ్ స్పీడు అవుసరం. కంపోజింగ్ మెషిన్, ఐ. బి. యం. లో పని చేయుటలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

(వరుస నెంబరు 1 నుండి 6 వరకు గల ఉద్యోగములు సెంట్రల్ వాటర్ అండ్ పవర్ కమీషన్ న్యూఢిల్లీ వారి క్రింద)

7. రెండు సీనియర్ టెక్నికల్ అసిస్టెంట్లు (ఒకటి షెడ్యూలు కులములు/జాతులకు) రిజిష్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా, కలకత్తా. జీతం. రు. 350-475. వయస్సు 25 సంవత్సరాలు. అర్హతలు: (i) శబ్దోత్పత్తి శాస్త్రంలో కనీసం సెకండ్ క్లాసుతో మాస్టర్స్ డిగ్రీ లేదా భాషా సంబంధమైన రిసెర్చి మెథడ్స్‌లో ప్రత్యేక శిక్షణతో అనేక భాషలు తెలిసిన వారై వుండాలి. (ii) మోడరన్ డిస్క్రిప్టివ్ మెథడ్స్ ననుసరించి స్పీచ్ డేటా కలెక్ట్ చేసి దానిని ఎనాలిసిస్ చేయుటలో ఫీల్డ్‌వర్కులో అనుభవంతో. కనీసం రెండు సంవత్సరాల భాషాసంబంధమైన రిసెర్చి అనుభవం. కావలసినది: లాంగ్వేజి సెన్సెస్ వర్కులో అనుభవం. మాతృభాష కంటే అదనంగా మోడరన్ ఇండియన్ లాంగ్వేజిలో సంస్కృతం నాలెడ్జి.

8. ఒక సీనియర్ సైంటిఫిక్ అసిస్టెంట్: (లభించినచో షెడ్యూలు కులములు/జాతులకు) డిఫెన్స్, ఫుడ్ రిసెర్చ్ లేబరేటరీ, మైసూరు. జీతం రు. 325-575. అర్హతలు కేటరింగ్ ఎస్టాబ్లిష్‌మెంటులో కనీసం 5 సంవత్సరాల అనుభవంతో కేటరింగ్ టెక్నాలజీలో డిగ్రీ లేక డిప్లొమా. ప్రసిద్ధిచెందిన కేటరింగ్ ఎస్టాబ్లిష్‌మెంట్‌లో ఎక్కువ అనుభవం ఉన్న అభ్యర్థులు మరియు వెస్ట్రన్ స్టైల్ కుకింగ్‌తో కలుపుకుని వివిధరకాల ఆహారం తయారుచేసే పద్ధతిలో ప్రావీణ్యత ఉన్నవారికి కావలసిన డిగ్రీ విషయంలో సడలించబడును.

9. ఒక సీనియర్ సైంటిఫిక్ రిసెర్చ్ అసిస్టెంట్ (స్టాటిస్టిక్స్) సెంట్రల్ సెరికల్చరల్ రిసెర్చి స్టేషన్ బెర్‌హంపూరు. జీతం: రు.325-575. వయస్సు 19-30 సంవత్సరాలు. అర్హతలు: యం ఏ. లేక యం. యస్‌సి లేక సబ్జక్టులో మూడు సంవత్సరాల కనీస అనుభవంతో స్టాటిస్టిక్స్‌లో సమానమైన అర్హత (షెడ్యూలు కులములు / జాతులు / మాజీ సైనికులకు ప్రాధాన్యత ఇవ్వబడును.)

10 ఓరియంటేషన్ మరియు మొబిలిటీలలో ఒక డెమానుస్ట్రేటర్: నేషనల్ సెంటర్ ఫర్ ది బ్లైండ్ డెహ్రాడూన్, జీతం రు. 320-530. వయస్సు 35 సంవత్సరాలలోపు. అర్హతలు (i) ఇండియన్ లేక ఫారెన్ యూనివర్శిటీ నుండి గుర్తింపబడిన గ్రాడ్యుయేట్ డిగ్రీ లేక సమానమైనది, (ii) పేరుపొందిన సంస్థ నుండి ఓరియంటేషన్ మరియు మొబిలిటీలో సర్టిఫికేటు (iii) ఓరియంటేషన్ మరియు మొబిలిటీలో గ్రుడ్డివారికి శిక్షణ యిచ్చుటలో రెండుసంవత్సరాల అనుభవం.

11. ఒక మెకానిక్ ఇంజనీర్. హెడ్‌క్వార్టర్స్, వెస్ట్రన్ నావెల్ కమాండ్, బొంబాయి, జీతం 250-380, వయస్సు 35 సంవత్సరాలలోపు. అర్హతలు; మెట్రిక్యులేషన్ లేక సమానమైనది. అయిదు సంవత్సరాలు ప్రాక్టికల్ అనుభవంతో వర్కుషాపు లేక టెక్నికల్/ ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లలో రెండు సంవత్సరాల గుర్తింపబడిన అప్రెంటిస్‌షిప్. లేక రెండు సంవత్సరాల ప్రాక్టికల్ అనుభవంతో మెకానికల్/ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో డిప్లొమా.

12 ఒక హెచ్ ఇ టి. గ్రేడ్ II (కార్టూనిస్ట్) డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్తు సర్వీస్, న్యూఢిల్లీ, జీతం రు, 250 - 380. వయస్సు 35 సంవత్సరాలలోపు. అర్హతలు (i) గుర్తింపబడిన యూనివర్శిటీ నుండి మెట్రిక్యులేషన్ లేక దానికి సమానమైనది. (ii) కమర్షియల్ / ఫైన్‌ఆర్టులో డిప్లొమా, (iii) ప్రత్యేకంగా కార్టూన్‌వర్కుతో ఇల్లస్ట్రేషన్ పనిలో కనీసం మూడు సంవత్సరాల ప్రాక్టికల్ అనుభవం

13 ఒక ఫారం రేడియో రిపోర్టరు.- (షెడ్యూలు జాతులకు) జీతం రు. 235-480. వయస్సు: 35 సంవత్సరాల లోపు. అర్హతలు (i) అగ్రికల్చర్‌లో డిగ్రీ లేక డిప్లొమా. (ii) అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసరుగా లేక దానికి సమానమైన పోస్టులో కనీసం మూడు సంవత్సరాల అనుభవం. (iii) రాష్ట్ర భాషలో ప్రావీణ్యత అంటే [illegible]. కావలసినది: బ్రాడ్ కాస్టింగ్ టెక్నిక్‌లలో కొంత అనుభవం.

14 ఒక లైబ్రేరియన్: జీతం రు. 150 - 320, వయస్సు 18-25 సంవత్సరాలు. అర్హతలు: లైబ్రరీ సైన్సు ఒక సబ్జక్టుగా గ్రాడ్యుయేటు లేదా లైబ్రరీ సైన్సులో డిప్లొమా కల్గివుండాలి. బైబ్లియోగ్రాఫికల్ మరియు డాక్యుమెంటరీ పనిలో నాలెడ్జి. లైబ్రరీ పనిలో అనుభవమున్న అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడును.

(ఉద్యోగములు నెంబరు 13, 14లు ఆల్ ఇండియా రేడియో జలంధర్ క్రింద)

15. రెండు సీనియర్ టెక్నికల్ అసిస్టెంట్లు (కెమికల్) జీతం రు. 325-475, వయస్సు 35 సంవత్సరాల వరకు, అర్హతలు; అనాలిటికల్ కెమిస్ట్రీలో స్పెషలైజేషన్‌తో యం. యస్‌సి. (కెమిస్ట్రీ). గ్రౌండ్ వాటర్ అనాలిసిస్ మరియు గ్రౌండ్ వాటర్ కెమిస్ట్రీలో అనుభవం.

16. ఒక అసిస్టెంట్ లైబ్రేరియన్: జీతం. రు. 210-425. అర్హతలు: గుర్తింపబడిన యూనివర్శిటీ నుండి డిగ్రీ. పుస్తకాలు, పిరియాడికల్స్, ఫిల్ములు కేటలాగులు తయారుచేయుట. స్టోర్ చేయుట, ఇండెక్స్ చేయుట. డిస్పాచ్ చేయుటలో 2 సంవత్సరాల వరకు అనుభవం కలిగి ఉండాలి.

(వరుస నెంబరు 15, 16 ఉద్యోగములు సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డు, ఫరీదాబాదు క్రింద)

17 రెండు టెక్నికల్ అసిస్టెంట్లు: మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్, న్యూఢిల్లీ, జీతం: రు. 210 - 425. వయస్సు: 30-1-71 నాటికి 21-25 సంవత్సరాలు. అర్హతలు: i) గ్రాడ్యుయేట్, (ii) రెండు సంవత్సరాల కాలం మెడికల్ స్టోర్సు ఆర్గనైజేషన్‌లో పనిచేసి ఉండాలి మెడికల్ స్టోర్‌ను నిర్వహించుటలోను, జాగ్రత్త పరచుటలోను అనుభవం కలిగి ఉండాలి. కావలసినవి. i) ప్రభుత్వ మెడికల్ స్టోర్సు ఆర్గనైజేషన్స్‌లో పని చేసిన వారికి ప్రాధాన్యత యివ్వబడును. మెడికల్ స్టోర్సు యొక్క ధరల పట్టీలో మంచి అనుభవము కలిగి ఉండాలి. మరియు ఆఫీసుపనిలో అనుభవం ప్రత్యేకించి నేపీలో, మరియు బడ్జెట్ ఎస్టిమేషన్‌లు తయారుచేయ కల్గి ఉండాలి. ii) టైపు రైటింగ్ నాలెడ్జి కలిగిఉండాలి.

18. ఒక లైబ్రేరియన్: (షెడ్యూలు కులములకు) రిసెర్చ్ & రిఫరెన్స్ డివిజన్, న్యూఢిల్లీ, జీతం: రు. 210-425, వయస్సు 22-28 సంవత్సరాలు. అర్హతలు i) గుర్తింపబడిన యూనివర్శిటీ నుండి డిగ్రీ ii) లైబ్రరీ సైన్సులో డిప్లొమా. యూనివర్శిటీ, కాలేజికాక డిపార్టుమెంటల్ లైబ్రరీలలో లైబ్రేరియన్‌గా పని చేసినట్లు మూడు సంవత్సరాల అనుభవం,

19 ఒక లైబ్రేరియన్: (షెడ్యూల్డు కులములకు) డిఫెన్స్ మెటలర్జికల్ రిసెర్చ్ లేబరేటరీ, హైదరాబాదు జీతం రు. 210-425. వయస్సు 18-35 సంవత్సరాలు. అర్హతలు (i) గుర్తింపబడిన యూనివర్శిటీ లేక దానికి సమానమైన దానినుండి సైన్సులో డిగ్రీ ii) గుర్తింపబడిన యూనివర్శిటీ లేక సంస్థ నుండి లైబ్రరీ సైన్సులో డిప్లొమా iii) పబ్లిక్/ ప్రభుత్వ లైబ్రరీలో లైబ్రేరియన్‌గా రెండు సంవత్సరాల అనుభవం.

20 రెండు సెక్షన్ ఆఫీసర్లు. (సివిల్) షెడ్యూలు జాతులకు, ఇండియన్ పోస్టు అండ్ టెలిగ్రాఫ్స్ డిపార్టుమెంటు, న్యూఢిల్లీ, జీతం. రు. 180-380 (గ్రాడ్యుయేట్‌కు రు. 240) వయస్సు 18-25 సంవత్సరాలు. అర్హతలు: సివిల్ ఇంజనీరింగ్‌లో గ్రాడ్యుయేట్,

21. ఏడు మెకానికల్ హాండ్స్ క్లాసు I: (రెండు షెడ్యూలు కులములకు. ఒకటి షెడ్యూలు జాతులకు రిజర్వు చేయబడినవి) ఫారమ్స్ రికార్డ్స్ ఢిల్లీ కన్నాట్. జీతం; రు. 125-155. వయస్సు; 18-25 సంవత్సరాలు, అర్హతలు (i) ఈ క్రింది ఏ ట్రేడులో నైనా గుర్తింపబడిన ఇన్‌స్టిట్యూట్‌నుండి డిప్లొమా లేక సర్టిఫికేటు. ఎలక్ట్రికల్/ మెకానికల్/ రిఫ్రిజిరేటర్/ బ్లాక్‌స్మిత్/ టిన్ అండ్ కాపర్ స్మిత్/ కార్పెంటరీలలో కనీసం 2 సంవత్సరాల ప్రాక్టికల్ అనుభవంతో. హిందీ ఇంగ్లీషు చదువుట వ్రాయుటలలో మంచి అనుభవంతో 6 సంవత్సరాల ప్రాక్టికల్ అనుభవమున్న అభ్యర్థులకు విద్యార్హతలు సడలించబడును. (ii) ఆర్మీ ట్రేడ్ క్వాలిఫికేషన్స్ ఆఫ్ క్లాసు 3 లేక హయ్యర్ ఆఫ్ గ్రూపు 'సి' లేక పై ట్రేడులలోని ఎక్స్ సర్వీస్‌మెన్‌కు (i) లోని అర్హతలు సడలించబడును

22. పన్నెండు బాయిలర్ మెన్: (రెండు షెడ్యూలు కులములకు. ఒకటి షెడ్యూలు జాతికి. ఒకటి మాజీ సైనికులకు రిజర్వు చేయబడినవి.) జీతం రు. 100-130 వయస్సు: 18-25 సంవత్సరాలు. అర్హతలు: 1) VIII స్టాండర్డ్. 20 NHP వరకు బాయిలర్స్ మెయిన్‌టెనెన్స్ మరియు రన్నింగ్‌లలో మూడు సంవత్సరాల అనుభవంతో బాయిలర్ ఆపరేటర్ సర్టిఫికేటు కల్గి ఉండాలి స్టీము పైపులు పైపు ఫిట్టింగులలో అనుభవం (II) ట్రేడ్ క్వాలిఫికేషన్ ఆఫ్ క్లాసు 3 లేక హయ్యర్ ఇంజన్ డ్రైవర్ ఆఫ్ గ్రూపు 'డి' ఉన్న మాజీ సైనికుల అర్హతలు (I) విషయంలో సడలింపుబడుండును. వారికి బాయిలర్ సర్టిఫికేటు కూడ తప్పక ఉండాలి.

((వరుస నెంబరు 21, 22 లు మిలిటరీ ఫారమ్స్ రికార్డ్సు ఢిల్లీ కన్నాట్ క్రింద)

23 ఒక కోర్టుక్లర్కు- (లభించినచో షెడ్యూలు కులములకు) డిపార్టుమెంట్ ఆఫ్ లీగల్ ఎఫైర్స్, న్యూఢిల్లీ. జీతం 110-180. వయస్సు 18-25 సంవత్సరాలు. అర్హతలు: i) గుర్తింపబడిన యూనివర్శిటీ లేక సమానమైన దానినుండి కనీసం మెట్రిక్యులేషన్ (ii) అటార్నీ ఆఫీసులో లేదా హైకోర్టు లేక సుప్రీంకోర్టు అడ్వకేట్ ప్రాక్టీసింగ్‌లో కనీసం 2 సంవత్సరాల అనుభవం హైకోర్టు, లేక సుప్రీంకోర్టుల ఆఫీసులలో పనిలో కనీసం రెండు సంవత్సరాల అనుభవం. (iii) హైకోర్టు లేదా సుప్రీంకోర్టు ముందువున్న లిటిగేషన్‌కు సంబంధించిన విషయాలలో, ప్రత్యేకించి కోర్టుకు హాజరవుతున్న న్యాయవాదికి అవుసరమైన సాధారణ సహాయం, లిమిటేషన్‌కు సంబంధించిన విషయాలలో పరిచయం. (iv) నిముషానికి కనీసం 30 మాటలవేగంతో ఇంగ్లీషులో టైపు చేయగల సామర్థ్యం. కావలసినవి: గుర్తింపబడిన యూనివర్శిటీలో లా డిగ్రి.

24. ఒక రిసెర్చ్ టెక్నికల్ అసిస్టెంట్ (డైరీ టెక్నాలజీ) (షెడ్యూలు కులములకు) జీతం రు. 210-425. వయస్సు 21-30 సంవత్సరాలు. అర్హతలు. ఫుడ్ టెక్నాలజీ/డెయిరీయింగ్ (డైరీ టెక్నాలజీ) లలో బి. యస్‌సి. డిగ్రీ లేక బి యస్‌సి. మరియు రెండు సంవత్సరాల అనుభవంతో ఇండియన్ డైరీ డిప్లొమా (డైరీ టెక్నాలజీ) లేక మోడరన్ డైరీ ప్లాంటలో మూడు సంవత్సరాల అనుభవంతో ఇండియన్ డైరీ డిప్లొమా డైరీ టెక్నాలజీ)

25. ఒక చార్జ్ మెన్: (రిఫ్రిజిరేషన్) జీతం రు. 270-475, వయస్సు 21-30 సంవత్సరాల మధ్య. అర్హతలు. (i) కనీస మెట్రిక్యులేషన్ (ii) గుర్తింపబడిన ఇన్‌స్టిట్యూట్ నుండి మెకానికల్ ఇంజనీరింగ్‌లో డిప్లొమా. 73 వ కోర్సులో సిటీ మరియు గిల్డ్స్ పుర్ టెక్నాలజికల్ సర్టిఫికేటు ఉన్నవారికి ప్రాధాన్యతఇవ్వబడును. iii) ప్లాంట్ చార్జ్ హాండ్ లేక ఫోర్‌మెన్ లేక డైరీ కోల్డ్ స్టోరేజి, ఐస్ ప్లాంట్ మొదలగు వాటిలాగున పెద్ద యన్ హెచ్ 3 రిఫ్రిజిరేటింగ్ ఇన్‌స్టలేషన్‌గా కనీసం అయిదు సంవత్సరాల అనుభవం (వరుస నెంబరు 24, 25 ఉద్యోగములు నేషనల్ డైరీ ఇన్‌స్టిట్యూట్, కర్నాల్ క్రింద).

26. ఒక చార్జిమన్ గ్రేడ్ II (షెడ్యూలు కులములకు) చీఫ్ ఇన్‌స్పెక్టరేట్ (సస్త్రమ్స్) చండీఘర్. జీతం రు 250-380, వయస్సు: 20-35 సంవత్సరాలు, అర్హతలు మెకానికల్ / ఏరోనాటిక్స్ ఇంజనీరింగ్‌లలో డిగ్రీలేక ఆర్మమెంట్ ఎక్విప్‌మెంట్స్‌లో ఏటిలో కొంత అనుభవంలో మెకానికల్/ ఏరోనాటిక్స్ ఇంజనీరింగ్‌లో డిప్లొమా లేక ఆర్మమెంట్స్ స్టోర్సు/ఎక్విప్‌మెంట్ యొక్క ఇన్‌స్పెక్షన్‌లో రెండు సంవత్సరాల అనుభవంతో టి. యస్ సి., లేక ఆర్మమెంట్ ఎక్విప్‌మెంటు ఇన్‌స్పెక్షన్‌లో అయిదు సంవత్సరాల అనుభవంతో మెట్రిక్యులేట్.

27. కమర్షియల్ ఇన్‌స్ట్రక్టర్: (షెడ్యూలు కులములకు) ఒకేషనల్ రిహాబిలిటేషన్ సెంటర్. హైదరాబాదు జీతం రు. 150-280, వయస్సు; 30 సంవత్సరాల వరకు తప్పక కావలసిన అర్హతలు; మెట్రిక్. కమర్షియల్ మరియు సెక్రటేరియట్ ప్రాక్టీస్‌లో సర్టిఫికేటు లేక డిప్లొమా ఇంగ్లీషు షార్ట్ హాండ్ నిముషానికి 100 మాటల స్పీడు మరియు టైపు రైటింగు నిముషానికి 40 మాటల స్పీడు.

కావలసినవి: కంప్యూటరుగా అనుభవంతో కంప్యూటింగ్ లేక ట్రైనింగ్‌లో సర్టిఫికేటు/డిప్లొమా. సెక్రటేరియట్ పని, అకౌంట్సు ఇన్‌స్ట్రక్టర్‌గా అనుభవం.

davp 591 [21] / 71

సామర్లకోట మునిసిపల్ కౌన్సిల్ రద్దుకు కుట్రలు

కమ్యూనిస్టు పక్ష సభ్యులు శ్రీ నారాయణమూర్తి నిశిత విమర్శ

హైదరాబాద్, ఆగస్టు 9

రాజకీయ స్వప్రయోజనాలను సాధించుకోవడానికిగాను కాంగ్రెసుపార్టీ సహాయంతో సామర్లకోట మునిసిపల్ కౌన్సిల్‌ను రద్దు చేయించడానికి స్వార్థపరులు ప్రయత్నిస్తున్నారని నేటి శాసనసభలో కమ్యూనిస్టు పక్ష సభ్యులు శ్రీ ఉండవల్లి నారాయణమూర్తి మునిసిపల్ పద్దులపై ప్రసంగిస్తూ విమర్శించారు.

సామర్లకోటలో ప్రజలచే ఎన్నుకోబడిన మునిసిపల్ కౌన్సిల్‌ను రద్దు చేయించడానికి ప్రయత్నిస్తున్న అప్రతిష్ఠపాలైన శక్తులకు సహాయపడుతూ మునిసిపల్ కౌన్సిల్‌కు, ఛైర్మన్‌కు ప్రభుత్వం సంజాయిషీ నోటీసు జారీ చేసింది.

సామర్లకోట మునిసిపాలిటీ అయినప్పటి నుంచీ కమ్యూనిస్టు పార్టీయే అధికారంలో వున్నది. మునిసిపల్ కౌన్సిల్‌కు వ్యతిరేకంగా పిటిషన్లు సమర్పించిన కొద్దిమంది స్వార్థపరులకు, అవినీతి పరులకు సహాయపడుతూ ప్రజాతంత్ర పద్ధతులను ప్రభుత్వం కాలదన్నిందని ఆయన తెలిపారు

మునిసిపల్ పాలనను కమ్యూనిస్టుపార్టీ ఆదర్శప్రాయంగా సాగిస్తున్నది, ఇది స్వార్థపరవర్గాలకు కన్ను కుట్టిందనిఆయన చెప్పారు.

పిటీషనులు పెట్టిన యిద్దరు కౌన్సిలర్ల బండారాన్ని శ్రీ నారాయణమూర్తి బయట పెట్టారు. ఇల్లు కట్టుకోడానికి 1966లో స్పెషల్ ఆఫీసరు పాలనలో మునిసిపాలిటీనుంచి ఒక కౌన్సిలర్ రు. 5 వేలను అడ్వాన్సుగా తీసుకొని కట్టిన ఇంటిని మునిసిపాలిటీకే మాసానికి రు. 125 లకు అద్దెకిచ్చారు. 1967 ఎన్నికల్లో కమ్యూనిస్టుపార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత, ఆ కౌన్సిలరు ఇల్లు కట్టిన స్థలం తనదనిదేవాదాయశాఖ వాదించగా అద్దె చెల్లించడాన్ని మునిసిపల్ కౌన్సిల్ నిలిపివేసిందని ఆయన అన్నారు.

1960 నుంచి 1967 వరకు మునిసిపల్ వ్యవహారాలను నిర్వహించిన స్పెషల్ ఆఫీసరు ప్రజల అవసరాలను విస్మరించారు. అందుకు ప్రభుత్వానిదే బాధ్యత 1960 లో కమ్యూనిస్టు పార్టీ నాయకత్వానవున్న మునిసిపల్ కౌన్సిల్ రద్దయ్యేనాటికి రు. 78 వేల బ్యాలన్సు ఉంది. తిరిగి 1967 లో స్పెషల్ ఆఫీసరు నుంచి అధికారం స్వాధీనం చేసుకొనే నాటికి ఆ బ్యాలన్సు రు. 688 లకు తరిగిపోయింది. 1960 లో ప్రభుత్వానికి బాకీయిలేని కౌన్సిల్ 1967 నాటికి రు. 3.5 లక్షల బకాయి తేలిందని ఆయన చెప్పారు

అందుచేత సామర్లకోట మునిసిపల్ కౌన్సిల్‌పై చర్య తీసుకొనడానికి ప్రభుత్వానికి నైతిక హక్కు లేదని ఆయన విమర్శించారు.

మార్కెట్ల నిర్మాణానికి, కబేళాలను నిర్మించడానికి ప్రభుత్వం మంజూరు చేసిన రు. 4 లక్షలను ఇతర పనులకు స్పెషల్ ఆఫీసరు తన హయంలో మళ్ళించారు. నిర్దిష్టమైన పనులకు కేటాయించిన నిధులను మళ్ళించడం తప్పనిమైనప్పటికి కూడ యిప్పటికీ ప్రభుత్వం మౌనంగా ఉన్నదని ఆయన అన్నారు

రు. 61 వేల మేరకు ఎంప్లాయీస్ ప్రావిడెంటు ఫండ్‌ను, రు 25 వేల మేరకు బోనసును, స్వీపర్ల కాలనీకి మంజూరు చేసిన రు. 27,500 లను స్పెషల్ ఆఫీసరు ఇతర పనులకు వినియోగించారని ఆయన విమర్శించారు.

1948 ఏప్రెల్ నుంచి జూలై వరకు తన ఉద్యోగులకు వేతనాలు చెల్లించకపోవడానికి మునిసిపల్ కౌన్సిల్ బాధ్యురాలనేది నిరాధారమైనది. ప్రభుత్వంనుంచి రావలసిన గ్రాంట్లు రాని కారణంగా జాప్యం జరిగిందని ఆయన తెలిపారు.

వంద ట్యూబ్‌లైట్లు అమర్చి మునిసిపల్ కౌన్సిల్ విలాసంగా వ్యవహరిస్తున్నదనే అరోపణ కూడ నిరాధారమైనది. ఆ ట్యూబ్‌లైట్లు స్పెషల్ ఆఫీసరు పాలనలో మంజూరు అయ్యాయని ఆయన చెప్పారు.

బోర్‌గేటు ఎన్నిక రద్దు ననుసరించి మునిసిపాలిటీలకు ప్రభుత్వం చెల్లించాల్సిన గ్రాంట్లను సక్రమంగా చెల్లించడం లేదు. చెరకు సెస్‌లో 20 శాతాన్ని మునిసిపాలిటీలకు యిచ్చే విషయాన్ని కూడ పరిశీలించ లేదు. తత్ఫలితంగా మునిసిపల్ పాలనలో ఆర్థిక యిబ్బందులు వస్తున్నాయని ఆయన అన్నారు.

ప్రజానీకానికి అనవసరమైన యిబ్బందులను తొలగించడానికి గాను పెట్టబడి విలువపై అస్తిపన్నును విధించాలని ఆయన డిమాండ్ చేశారు.

తత్సంబంధమైన మంత్రుల సమాధానాలు విన్న అనంతరం పంచాయితీరాజ్, మునిసిపల్ పద్దులను శాసనసభ ఆమోదించింది.

రాష్ట్రప్రభుత్వ శాఖల్లో అవినీతి

శాసనమండలిలో విమర్శ

హైదరాబాద్, ఆగస్టు 9

రాష్ట్రప్రభుత్వ శాఖలలో పైనుంచి క్రింది వరకు అవినీతి నిండియున్నది. అవినీతి అరోపణలు మంత్రులమీద, పున్నతాధికారుల పైన ఎక్కువగా వున్నవి. వీటిపై న్యాయవిచారణ జరిపించాలి. మంత్రులు, పున్నతాధికారులే అవినీతికి పాల్పడితే, రాష్ట్రపరిపాలనా యంత్రాంగం సరిగా ఎలా పనిచేయగలుగుతుందని బడ్జెట్‌పై సాధారణ చర్చలో పాల్గొంటూ జనసంఘసభ్యులు శ్రీ వి. రామారావు అన్నారు.

ప్రభుత్వరంగపరిశ్రమలలో, రైల్వేలలో రాష్ట్రంలోని వారికి ఎక్కువ ఉద్యోగావకాశాలు కలుగచేయాలి. ప్రభుత్వంచే నడుపబడుతున్న కొన్నిసంస్థలు వుద్యోగాలు కొరకై దరఖాస్తులు నేరుగా తీసుకోవటం జరుగుతుంది. ఆ పద్ధతిని విడనాడి ప్రభుత్వ ప్రైవేటు యాజమాన్యాలు ఉద్యోగ దరఖాస్తులు ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజిల ద్వారా తీసుకోవాలని శ్రీ రావు అన్నారు.

హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ రద్దు అయిన తర్వాత కార్పొరేషన్ ధనం, కాంగ్రెస్‌పార్టీ స్వప్రయోజనాలకు వినియోగించుకోవటం జరుగుతుంది మునిసిపల్ కార్పొరేషన్ ధనం దుర్వినియోగంకాకుండా అన్ని రాజకీయ పార్టీలతో ఒక కమిటీని వేయాలన్నారు.

రాష్ట్రమంత్రులపై వచ్చిన అవినీతి ఆరోపణలను, మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిపై వచ్చిన ఆరోపణలను, మాజీ పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్‌పై వచ్చిన ఆరోపణలు మొదలైన వాటిపై ఎప్పటికప్పుడు న్యాయవిచారణ జరపాలని శ్రీ రామారావు కోరారు.

అంతకు ముందు కాంగ్రెసు సభ్యులు శ్రీ పంకజాక్షం మాట్లాడుతూ హైదరాబాద్‌లోని మలక్‌పేట, సంజీవరెడ్డినగర్ మొదలైన కాలనీలలోని ఇండ్లను ప్రభుత్వ వుద్యోగులకు అద్దె కొనుగోలుపై విక్రయించాలని. రాష్ట్రం సమైక్యంగావుండాలని, గ్రామాధికార్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు,

విజయభాస్కరరెడ్డి సమాధానం

దేశంలో అశాంతి పరిస్థితుల వల్ల నాల్గవ పంచవర్ష ప్రణాళిక ఈనాటి వరకు రూపొందించబడలేదు. రాష్ట్రంలో వ్యవసాయోత్పత్తి 1964-65 సంవత్సరాని కన్నా ప్రస్తుతం తగ్గుముఖం పటింది.

1965 తరువాత రాష్ట్రంలో అతివృష్టి అనావృష్టి కారణాలవల్ల వ్యవసాయఉత్పత్తి తగ్గింది. నిరుద్యోగ నిర్మూలన అనే విషయం దేశం మొత్తం మీద వుంది. నిరుద్యోగాన్ని నిర్మూలించటానికి కేంద్రప్రభుత్వంముందుకు రావాలని నేడు శాసనమండలిలో బడ్జెట్‌పై నాలుగు రోజులు జరిగినసాధారణ చర్చకుసమాధానమిస్తూ ఆర్థికమంత్రి శ్రీ విజయభాస్కర రెడ్డి అన్నారు.

ప్రస్తుతం రాష్ట్రంలో నున్న కరువు పరిస్థితి దృష్ట్యా కేంద్రం కనీసం 10 కోట్ల రూపాయలు రాష్ట్రానికి యివ్వాలని కోరటం జరిగింది. ఈ విషయమై వత్తిడి తేవటానికి ముఖ్యమంత్రి ఢిల్లీ వెళ్తున్నారు.

వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి జనాభా ప్రాతిపదికపైననే ఆధారపడి డబ్బు కేటాయించటం జరిగింది ప్రస్తుత పరిస్థితులలో ఏమీ మార్పు వుండదు అవసరమయితే కొంత అదనంగా ఇవ్వగలుగుతాము గాని. జనాభా ప్రాతిపదిక మార్పు చేయటం సాధ్యపడదని మంత్రి అన్నారు.

ఎంటలకు హిస్పా తెగులు నివారణకు, రాష్ట్ర ఉష్ణోగతపై ఆధారపడి క్రొత్తమేలు జాతి విత్తనాలు ఉత్పత్తికి పరిశోధనలు జరుపవలసిందిగా వ్యవసాయ విశ్వ విద్యాలయాన్ని కోరటం జరిగింది. ఆమేరకు వారిపరిశోధనలు చేస్తారు.

ప్రభుత్వ ఉద్యోగుల వేతనాలివ్వనపై, ఉపాధ్యాయుల. మునిసిపల్ ఉద్యోగుల విషయంలో గూడా పునాసంగా వ్యవహరించగలమని మునిసిపల్ వుద్యోగులలో వర్క్‌చార్జడ్ కంటింజన్సీ ఉద్యోగుల విషయమై గూడా ప్రభుత్వం ఆలోచిస్తుందన్నారు.

రాయలసీమ అభివృద్ధిమండలిలో సాంకేతిక నిపుణులు. వివిధ శాఖల ఉన్నతాధికారులు సభ్యులుగా వుంటున్నారు.

జిల్లా పరిషత్ నుండి విద్యాసంస్థలను వేరుచేసే ప్రసక్తేలేదని ఆయనన్నారు.

తెలుగుభాషలో పుత్తీర్ణులైన పున్నత విద్యావంతులకు ఉద్యోగావకాశాలు కలుగజేయుటానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నది. విద్యాశాఖలో కొఠారి కమిషన్ సిఫార్సులను అనులుపరుస్తూనే వున్నాము

ప్రభుత్వ రంగంలో రాష్ట్రంలోని వారికె హెచ్చు అవకాశాలు కలుగజేయాలని. ఆ మేరకు కేంద్రంపై వత్తిడి తెస్తున్నామని శ్రీ విజయభాస్కరరెడ్డి తెలిపారు.

సచివాలయ ఉద్యోగులప్రమోషన్లు

మంత్రి వివరణ

హైదరాబాద్, ఆగస్టు 9

ఉభయ ప్రాంతాల సచివాలయ ఉద్యోగులను సమానం చేయటంలోనూ, వారిని ప్రమోట్ చేసే విషయంలోనూ, ప్రభుత్వ ప్రెస్ ఉద్యోగుల డిమాండ్లకు సంబంధించి ప్రభుత్వం ఎటువంటి వుత్తరువులు జారీచేయలేదని నేడు శాసనమండలి ప్రశ్నోత్తరాల సమయంలో ఆర్థికమంత్రి శ్రీ విజయభాస్కర రెడ్డి. కమ్యూనిస్టు సభ్యులు శ్రీ కె. యల్. మహేంద్ర ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

భీమవరం ప్రభుత్వ ఆసుపత్రిపై ఫిర్యాదులు

భీమవరంలోని ప్రభుత్వ ఆసుపత్రి పని తీరుపై అనేక ఫిర్యాదులుచేస్తూ పంపిన మెమోరాండం ప్రభుత్వానికి అందిందని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ ఇబ్రహీం అలిఅన్సారీ నేడు శాసనమండలిలో శ్రీ వై. వి. కృష్ణారావుకు చెప్పారు.

ఆసుపత్రిలోని కొందరుసిబ్బందికి సంబంధించి అనేక ఫిర్యాదులు మెమోరాండంలో పేర్కొనబడినవని మంత్రి చెప్పారు. [illegible] ప్రైవేటులో [illegible] జరిగిందని మంత్రి అంగీకరించారు. ఈ మెమోరాండం అందిన అనంతరం రాష్ట్ర మెడికల్ సర్వీసుల డైరెక్టర్ డాక్టర్‌కు సంజాయిషీ నోటీసును ఇవ్వటం జరిగిందని మంత్రి తెలిపారు.

ఆసుపత్రి వైద్యాధికారి, ఇతర ఉద్యోగులను బదిలీ చేయటం జరిగిందన్నారు. డాక్టర్‌ను కూడా బదిలీ చేయటం జరిగిందని, విచారణ అనంతరం వారిపై తగిన చర్య తీసుకోబడుతుందని మంత్రి చెప్పారు.

ఫాదర్ ఫెరర్ సమస్య

1971 సంవత్సరం మార్చి అంతానికి అనంతపూర్ జిల్లాను వదిలివెళ్ళవలసిందిగా ఫాదర్ ఫెరర్‌ను ప్రభుత్వం కోరలేదని నేడు శాసన మండలిలో హోంమంత్రి శ్రీ వెంగళరావు చెప్పారు.

తనకు వచ్చిన విరాళములను (గోధుమ తదితర) ఫెరర్ దుర్వినియోగ పరచాడని నిఘా శాఖ ఒక కేసును రిజిష్టర్ చేసిందని మంత్రి చెప్పారు.

ఫాదర్ ఫెరర్‌పై విచారణ జరిపించవలసిందిగా డి. ఆర్. ఒ. నివేదిక ఆధారంగా రాష్ట్రప్రభుత్వం కలెక్టర్‌ను కోరటం జరిగిందని, కలెక్టర్ నివేదికను కేంద్ర ప్రభుత్వానికి పంపటం జరిగిందని మంత్రి చెప్పారు.

డి. ఆర్. ఒ. నివేదికను సభముందుంచటానికి మంత్రి నిరాకరించారు.

కుటుంబంలో కనీసం ఒకరికి ఉద్యోగం

ప్రతి కుటుంబంలోనూ ఒకరికి ఉద్యోగం కల్పించాలనే పథకంలో, వెనుకబడిన వర్గాలకు, షెడ్యూలు కులాలు, జాతులవారికి ప్రాముఖ్యత యివ్వబడుతుందని నేడు రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ సంజీవరెడ్డి శాసన మండలిలో శ్రీ సింగరాజు రామకృష్ణయ్యకు చెప్పారు.

వ్యవసాయ పట్టభద్రులకు ఉద్యోగాలు

రాష్ట్రంలో వ్యవసాయ పట్టభద్రులకు, మైసూర్ ప్రభుత్వం అనుసరిస్తున్న పద్ధతుల లాగానే సమిష్టి వ్యవసాయక్షేత్రాలలో ఉపాధి కల్పించే ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నదని కమ్యూనిస్టు నాయకులు శ్రీ వై.వి. కృష్ణారావు ప్రశ్నకు సమాధానమిస్తూ నేడు శాసనమండలిలో కార్మిక మంత్రి శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.

రామగుండంలో ఎరువుల ఫ్యాక్టరీకి కేంద్రం లైసెన్సు

రామగుండంలో ఎరువుల ఫ్యాక్టరీని నెలకొల్పేందుకుగాను ఎరువుల కార్పొరేషన్‌కు కేంద్రప్రభుత్వం లైసెన్సును మంజూరు చేసిందని నేడు శాసనమండలిలో ముఖ్యమంత్రి తరపున ఆర్థికమంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డి చెప్పారు.

ఫ్యాక్టరీకి అవసరమైన స్థలాన్ని కొనుగోలు చేసి రాష్ట్ర ప్రభుత్వం ఎరువుల కార్పొరేషన్‌కు స్వాధీనం చేయటం జరిగిందని ఆయన తెలిపారు

ఈ ఫ్యాక్టరీలో సంవత్సరానికి 4 లక్షల 68 వేల టన్నుల ఎరువు ఉత్పత్తి చేయవచ్చని ఆయనన్నారు.

గ్రామీణ పారిశ్రామిక పథకాలు

నల్గొండ, అనంతపూర్, నర్సరావుపేటల లోని గ్రామీణ పారిశ్రామిక పథకాలకు 1969-70 వ సంవత్సరంలో రు. 14.79 లక్షల సహాయం చేయవలసిందిగా కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరిందని. అయితే రు 6.03 లక్షలు మాత్రమే కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని నేడు శాసనమండలిలో చిన్న తరహా పరిశ్రమల మంత్రి శ్రీ జి. వి. వెంకన్న చెప్పారు.

1970-71 సంవత్సరంలో రు. 9.55 లక్షల సహాయానికై విజ్ఞప్తి చేయగా రు. 5.37 లక్షలనే కేంద్రం మంజూరు చేసిందని ఆయన తెలిపారు.

సిండికేట్ నాయకులు శ్రీ సిన్హా మృతి

న్యూఢిల్లీ, ఆగస్టు 10

బీహార్‌లో ప్రముఖ సిండికేట్ నాయకులు శ్రీ మహేష్‌ప్రసాద్ సిన్హా నేటి ఉదయం యిక్కడ హృద్రోగంతో మృతిజెందారు.

శ్రీ సిన్హా గత సాయంత్రం యిక్కడకు వచ్చారు. పార్టీ వ్యవహారాలను గురించి సిండికేట్ నాయకులు శ్రీయుతులు నిజలింగప్ప కె. కామరాజ్. సాదిక్ అలీలతో అయన చర్చించారు.

ఆయన నేటి తెల్లవారు ఝామున 2-30 గంటలకు మృతిజెందారు. ఆయన మృతదేహాన్ని నేటి ఉదయం తుఫాన్ ఎక్స్‌ప్రెస్‌లో పాట్నాకు తీసుకవెళ్ళారు.

లోక్‌సభ సంతాపం

వీరేంద్ర కాంతలాహిరి, మహేష్ ప్రసాద్ సిన్హాల మృతికి లోక్‌సభ నేడు తన సంతాపాన్ని వ్యక్తం చేసింది.

స్పీకరు శ్రీ జి. యస్. ధిల్లాన్, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, వివిధ పార్టీల నాయకులు సంతాపం తెలిపిన అనంతరం సభ్యులు కొద్దిసేపు మౌనంగా నిలబడి సంతాపాన్ని వ్యక్తం చేశారు.

స్వాతంత్ర్యోద్యమంలో అనేక సందర్భాలలో లాహిరి పాల్గొన్నారు. ఆయన తాత మోతీలాల్ [illegible] సమావేశాలు. దేశ విభజన సమయంలో ఆయన స్వస్థలం పాకిస్తాన్‌కు వెళ్ళింది. అప్పటినుండి బెంగాలు [illegible] ప్రేమించారని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ అన్నారు.

వినుకొండ తాలూకాలో కరువు

వినుకొండ, ఆగస్టు 10

గత ఆరు మాసాలుగా వినుకొండ తాలూకాలో వర్షాలు లేవు. [illegible] వినుకొండ తాలూకాలో ప్రజలు నీరు లేక నానా బాధపడుతున్నారు. వినుకొండ తాలూకాలో కరువు పరిస్థితులు ఆవరిస్తున్నాయి.

గత నాలుగు మాసాలుగా జీతాలు అందక వినుకొండ, [illegible] సమితుల్లోని ఉపాధ్యాయులు విపరీతంగా బాధపడుతున్నారు. గత పదిహేను రోజులుగా బిల్లులు బి. డి. ఓ. సంతకం కోసం అలాగే పడి ఉన్నాయి. ప్రభుత్వం అనావృష్టి ప్రాంతాలకు 50 బావులను మంజూరు చేసింది. కాని, బి. డి. ఓ. ఇంతవరకూ డబ్బు మంజూరు చేయలేదు. తక్షణం చర్య తీసుకోవాలని ఉన్నతాధికారులను ఇక్కడి ప్రజలు గట్టిగా కోరుతున్నారు.

"యుద్ధం ఒక్కటే వాస్తవం"

సాదత్ ప్రకటన

కైరో, ఆగస్టు 8

అరబ్-ఇజ్రాయిల్ పోరాటంలో యుద్ధం ఒక్కటే వాస్తవమని అధ్యక్షుడు అన్వర్ సాదత్ నేడు ప్రకటించారు.

"యుద్ధం వస్తున్నది. అందులో అనుమానంలేదు" అని అరబ్ సోషలిస్టు యూనియన్ కేంద్ర కమిటీలో ప్రసంగిస్తూ సాదత్ పేర్కొన్నారు.

ప్రకటన

విజయవాడ తాలూకా, కానూరు గ్రామం లోని ముదిగొండ బాలయ్య కుమార్తు యల్లమందగారి R. S. No. 30/1 లో 0.50 సెంట్లు భూమి నేను కొనుటకు విక్రయించుకుని ది. 4-8-1971 న ఎగ్రిమెంటు రిజిష్టరు చేయించుకున్నాను. ఎవరికైనా ఆక్షేపణలు వున్న ఈ తేదీనుండి 15 దినములలోపల మాకు తెలియజేయవలెను. ఆ తరువాత ఏ విధమైన ఆక్షేపణలు వచ్చినా మాకెట్టి సంబంధ ముండదని ఇందుమూలముగా తెలియజేయుచున్నాను.

ఇట్లు,
పెదపూడి పానకాలరావు,
S/o రత్తయ్య,
కానూరు - కృష్ణాజిల్లా.
10-8-71

విశాఖపట్నం పోర్టు ట్రస్ట్

టెండరు నోటీస్

"శాలివెల్లపాలెం వద్ద నున్న సెక్టార్ I లోని క్వార్టర్ల ప్రాంతంలోని సెప్టిక్‌ట్యాంకులకు చుట్టూ కాంపౌండు గోడతో సహా కావేజ ట్రీట్‌మెంట్ వర్క్స్ నిర్మాణమునకూ అనుభవము గల కాంట్రాక్టర్ల వద్ద నుండి నిర్ణీతఫారములో సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. ఎస్టిమేషన్ మొత్తం రు. 66,086/-. టెండర్లు చీఫ్ ఇంజనీర్, విశాఖపట్నం పోర్టుట్రస్ట్ వారిచే 27-8-71 సాయంత్రం 3.00 గంటలవరకు స్వీకరించబడును. టెండర్లు తిరిగి ఆదేరోజు సాయంత్రము గం|| 3-05 ని||లకు టెండరుకమిటీచే అప్పటికి హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును.

2. టెండరు ఫారములు, మరియు స్పెసిఫికేషన్‌లకొరకు టెండరు ఫారముల సెట్ ఒకటికి 15 రూపాయలు (పదునైదు రూపాయలు మాత్రం) ఫైనాన్షియల్ అడ్వయిజర్ & చీఫ్‌అక్కౌంట్స్ ఆఫీసర్ విశాఖపట్నం పోర్టు ట్రస్ట్ (రెవిన్యూ ఎర్నింగ్ సెక్షన్) వారికి ఆఫీసు పని వేళలలో నగదు చెల్లించి పొందవచ్చును. ఫైనాన్షియల్ అడ్వయిజర్ & చీఫ్ అకౌంట్సు ఆఫీసర్ వారినుండి పొందిన నగదు రశీదును చీఫ్ ఇంజనీర్, విశాఖపట్నం పోర్టుట్రస్టు వారికి పెట్టుకొను దరఖాస్తుకు జతపరచి పంపాలి. దరఖాస్తులో (I) డబ్బును డిపాజిట్ చేసిన వని పేరు, (ii) టెండరు పెట్టుటకు అభిలాష గల కాంట్రాక్టరు పేరు. (iii) అడ్రసు స్పష్టముగా వ్రాయాలి.

3. టెండరు ఫారముల ఖరీదును మనియార్డరుద్వారా పంపదలచినచో టెండరు పేపర్లు కావలసిన పని పేరు మనియార్డరు కూపనుమీద స్పష్టంగా వ్రాయాలి. స్పష్టమైన వివరాలు ఇవ్వలేక పోయినట్లయితే టెండరు పేపర్లు జారీచేయకుండా నిలిపి వేసినచో పోర్టుట్రస్టు వారికి బాధ్యత లేదు.

4. అభిలాషగల టెండరుదారులు గత మూడు సంవత్సరాలలో ఇటువంటి పనినే రు. 67,000/- లకు తక్కువ లేకుండా చేసినట్లు రుజువుపరచు పత్రమును చూపాలి. ఈ సమాచారమును టెండరు ఫారముల కొరకు పెట్టుకొను దరఖాస్తుకుకూడ జతపరచి పంపాలి. అట్లు పంపనిచో టెండరు పేపర్లు జారీ చేయబడవు. కట్టిన మొత్తం తిరిగి ఇవ్వబడదు.

5. పై దానితో ఏ విధమైన సంబంధం లేకుండగనే ఏ పార్టీకైనా టెండరు పేపర్లు జారీచేయకుండా ఉండు అధికారము చీఫ్ ఇంజనీరుకు కలదు,

చీఫ్ ఇంజనీర్.

శరణార్థులకై రు.200కోట్లు కేటాయింపు : లోక్ సభ ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు 10

బంగ్లా దేశ్ శరణార్థుల సహాయ కార్యక్రమాలకై రు 200 కోట్లు కేటాయిస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనుబంధ పద్దులను లోక్ సభ నేడు ఆమోదించింది.

అనుబంధ పద్దులపై జరిగిన చర్చకు ఆర్థికశాఖ స్టేట్‌మంత్రి శ్రీ కె. ఆర్. గణేష్ సమాధానమిస్తూ బడ్జెట్‌లో అదనంగా ఏర్పడిన ఖర్చును పూడ్చేందుకై ప్రభుత్వం ఆర్థిక బడ్జెట్ పరిస్థితిని ప్రభుత్వం పూర్తిగా పునఃపరిశీలించ గలదన్నారు. ప్రణాళికేతర వ్యయాన్ని తగ్గించాలని పన్నుల వసూలును వేగిర పరచాలని, స్వదేశంలో పొదుపును పెంచాలని ప్రభుత్వం భావిస్తున్న దన్నారు.

అనుబంధ పద్దులను ప్రవేశపెట్టటం గాక ప్రభుత్వం మరో బడ్జెట్‌ను ప్రవేశపెట్టాలని చర్చ సందర్భంగా కొందరు సభ్యులు చేసిన సూచనను ప్రస్తావిస్తూ అదనపు వనరులను సేకరించవలసిన ఆవశ్యకత ఏర్పడితే ప్రభుత్వం మరో బడ్జెట్‌ను ప్రవేశపెట్ట గలదన్నారు

బంగ్లాదేశ్ స్వాతంత్ర్యోద్యమానికి పెట్టుబడిగా ప్రభుత్వం యీ రు. 200 కోట్లను వ్యయపరుస్తుందని శ్రీ గణేష్ అన్నారు.

శరణార్థులవలన ఏర్పడిన అదనపు భారం మూలంగా ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలకు స్వస్తిపలకదన్నారు.

చర్చ సందర్భంగా, భారత్ సోవియట్ ఒప్పందంపై జనసంఘ్ సభ్యుడు శ్రీ జోషి చేసిన వ్యాఖ్యను శ్రీ గణేష్ తీవ్రంగా విమర్శించారు.

ఒప్పందంపట్ల హర్షం తెలిపినట్లుగా శ్రీ జోషి దానిని వ్యతిరేకిస్తున్నారని విమర్శించారు ఈ దేశంలో యీ విధమైన రాజకీయాలతో తీవ్రంగా పోరాడాలని ఆయన అన్నారు.

"5 రోజుల పనివారం ప్రతిపాదన లేదు"

ముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాద్ ఆగస్టు 10

రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలలో 5రోజుల పనివారానికి ప్రవేశపెట్టే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో లేదని ముఖ్యమంత్రి బ్రహ్మానంద రెడ్డి నేడు రాష్ట్ర శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీమతి జె. ఈశ్వరీబాయి ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు మైసూరు ప్రభుత్వం రాష్ట్రంలో '5 రోజుల పనివారాన్ని ప్రవేశపెట్టిన విషయం పాఠకులకు విదితమే

కాంగ్రెసుపార్టీ ఆమోదించిన 10అంశాల కార్యక్రమం అమలును సాధించేందుకు రాజ్యాంగాన్ని సవరించటానికి ఉద్దేశించబడిన వివిధ ప్రతిపాదనలను గురించి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంతో సంప్రదించలేదని శ్రీ మహానంద ప్రశ్నకు సమాధానంగా తెలిపారు

పట్టణ ఆస్తుల పరిమితికి సంబంధించి కేంద్రం పంపిన నమూనా బిల్లుపై రాష్ట్ర ప్రభుత్వం తన అభిప్రాయాలను ఇంకా కేంద్రానికి తెలియజేయ లేదన్నారు.

ఇనామ్ భూముల రద్దు చట్టం

ఇనామ్ భూములు, పట్టాభూములు కావని పేర్కొంటూ ఆంధ్రప్రదేశ్ (తెలంగాణాప్రాంతం) ఇనామ్‌భూములరద్దుచట్టాన్ని (1967) హైకోర్టు కొట్టివేసింది. శ్రీ జి. సత్యనారాయణరావు ప్రశ్నకు సమాధానంగా తెలియచేశారు ఇనామ్ భూములపై ఋణాలను మంజూరు చేయరాదని, ఆంధ్రప్రదేశ్ కేంద్రభూమి తనఖా బ్యాంకు, ప్రాథమిక భూమి తనఖాబ్యాంకులకు సలహా యిచ్చిందని తెలియజేశారు.

హైకోర్టుతీర్పుపై సుప్రీంకోర్టులో అప్పీలు చేయాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు, ఈ విషయానికి సంబంధించి ప్రస్తుతానికి ఎలాంటి చర్యలు తీసుకోరాదని కలెక్టర్లకు ఆదేశాలు యివ్వడం జరిగిందని తెలిపారు.

భూమిశిస్తు రద్దుచేసేదిలేదు

భూమిశిస్తును రద్దుచేసే ప్రశ్న లేదని రెవిన్యూశాఖమంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి. శ్రీ నరసింహం ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు. జమాబందిని రద్దుచేసే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని చెప్పారు.

వైద్య విద్వాన్ గుర్తింపు సమస్య

"వైద్య విద్వాన్"ను "ఏ" తరగతి మెడికల్ ప్రాక్టీషనర్‌గా గుర్తించవలసిందిగా డిప్లమోదారులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారని ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ ఇబ్రహీమ్ అలీఅన్సారీ శ్రీ మహానంద ప్రశ్నకు సమాధానంగా తెలియ చేశారు. ఈ ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని తెలియజేశారు

ముడిపట్టు దిగుమతి

ఇతర దేశాలకు ఎగుమతి చేసిన పట్టు వస్త్రాల విలువలో 20వ శాతం విలువమేరకు ముడిపట్టును విధిగా దిగుమతిచేసుకోవాలన్న విధానాన్ని కేంద్రప్రభుత్వం అనుసరిస్తున్నదని శ్రీ పి. వెంకటేశన్ ప్రశ్నకు సమాధానంగా చేనేత పరిశ్రమలశాఖ మంత్రి శ్రీ ఎ. భగవంతరావు తెలియ చేశారు 1970-71 లో జపాన్, కొరియాలనుండి 50 వేల కిలోగ్రాముల ముడి పట్టును దిగుమతి చేసుకోవటం జరిగిందని కేంద్ర పట్టుబోర్డు తెలియజేసిందని చెప్పారు.

ఇండియన్ ఎయిర్ లైన్స్‌కు లాభాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 10

1971-72 సంవత్సరంలో ఇండియన్ ఎయిర్ లైన్స్‌కు 1.75 కోట్ల రూపాయల లాభం వస్తుందని నేడు కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి లోక్‌సభకు సమర్పించిన ఇండియన్ ఎయిర్ లైన్స్ కార్పొరేషన్ బడ్జెట్‌లో పేర్కొన్నారు.

గత సంవత్సరం ఈ సంస్థకు 4.66 కోట్ల రూపాయల నష్టం వచ్చింది.

ఎల్. ఐ. సి, యూనిట్ ట్రస్ట్ నిధుల వినియోగం

లోక్‌సభలో చావన్ వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 10

జీవితభీమా కార్పొరేషన్, యూనిట్ ట్రస్ట్‌లాంటి సంస్థలు తమ ధనాన్ని ప్రజాప్రయోజనకర కార్యక్రమాలకు వినియోగించవలసిన అవసరం వుందని, అలాగే ప్రభుత్వానికి కూడా ఆ సంస్థలు అప్పులు అందచేయవలసిన అవసరం కూడా వున్నదని ఆర్థికమంత్రి శ్రీ చావన్ యీరోజు లోక్‌సభలో చెప్పారు.

యల్. ఐ. సి. యూనిట్ ట్రస్ట్ లాంటి సంస్థలనుంచి ప్రభుత్వం తక్కువగా అప్పులు తీసుకోరాదని శ్రీ ఎ జి కులకర్ణి చేసిన సూచనను ఆయన తిరస్కరించారు.

ఇరాన్‌లో భూకంపం

టెహరాన్, ఆగస్టు 10

ఇరాన్‌లోని ఉత్తర ప్రాంతంలో నిన్న భూకంపం సంభవించిన ఫలితంగా 30 మంది గాయపడ్డారని, వందలాది ఇళ్ళు నేల కూలి పోయాయని గత రాత్రి టెహరాన్ రేడియో ప్రకటించింది.

కనీసం 900 ఇళ్ళు నేల కూలిపోయి వుండవచ్చునని ఆ రేడియో తెలిపింది.

ట్యూబ్ రైల్వే నిర్మాణ ప్రతిపాదన లేదు

న్యూఢిల్లీ, ఆగస్టు 10

బొంబాయిలో ట్యూబ్ రైల్వే నిర్మాణం గూర్చి ప్రభుత్వంవద్ద ఎలాంటి ప్రతిపాదన లేదని రైల్వేశాఖమంత్రి శ్రీ హనుమంతయ్య నేడు లోక్‌సభలో తెలిపారు.

సభ్యుడు శ్రీ జగదీష్ భట్టాచార్య అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఆయన పై విషయం తెలిపారు.

కె. సి. కెనాల్లో నీళ్ళు లేని స్థితి

ఆళ్ళగడ్డ, ఆగస్టు 10

కె. సి. కెనాల్లో అసలు నీళ్ళు లేవు. అందువల్ల పరిసరాలాల్లో నాట్లు వెయటం రైతులకు అసాధ్యమైపోతోంది

తెలంగాణాలో కరువు

చెన్నారెడ్డి ప్రకటన

హైదరాబాదు, ఆగస్టు 9

తెలంగాణాలో కరువుకు గురైన ప్రాంతాలలో సహాయక చర్యలు తీసుకొనడానికి వీలుగా నిధులను కేటాయించవలసిందిగా ప్రజాసమితి అధ్యక్షులు శ్రీ చెన్నారెడ్డి కేంద్రానికి విజ్ఞప్తి చేశారు.

పశ్చిమ బెంగాల్ పారిశ్రామికీకరణ

మంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 10

పశ్చిమ బెంగాల్‌ను పారిశ్రామిక వంతం చేసే విషయాన్ని పరిశీలించేందుకు ఒక ఉన్నతాధికార కమిటీ నియమించ బడిందని నేడు లోక్ సభలో పారిశ్రామికాభివృద్ధి మంత్రి శ్రీ మొయినుల్ హక్ చౌదరి చెప్పారు.

ఈ కమిటీలో పారిశ్రామికాభివృద్ధి మంత్రిత్వశాఖ కార్యదర్శి, ఆర్థిక మంత్రిత్వశాఖ కార్యదర్శి, ప్రధాని సలహాదారు సభ్యులుగా వున్నారని ఆయన చెప్పారు.

పశ్చిమబెంగాల్‌ను పారిశ్రామికీకరణ చేసే విషయమై ఉన్నతాధికారులతో చర్చించేందుకు తాను ఈ నెల 20 వ తేదీన కలకత్తా వెళ్తున్నానని శ్రీ చౌదరి తెలిపారు. ఈ చర్చల అనంతరం, ఇందుకు తీసుకోవలసిన చర్యలను ప్రభుత్వం పరిశీలిస్తుందని మంత్రి చెప్పారు.

కర్పూరి ఠాకూర్ ఎన్నిక

నూతన సోషలిస్టు పార్టీ అధ్యక్షునిగా

న్యూఢిల్లీ, ఆగస్టు 9

నూతనంగా ఆవిర్భవించిన సోషలిస్టుపార్టీ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులుగా శ్రీ కర్పూరి ఠాకూర్, శ్రీ దండావతేలు నేడిక్కడ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ప్రజాసోషలిస్టుపార్టీ, సంయుక్త సోషలిస్టుపార్టీ మరో మూడుచిన్న పార్టీల విలీనంతో సోషలిస్టుపార్టీ నేడు ఆవిర్భవించింది

ఆమోదం

(1వ పేజీ తరువాయి)

వంగా, ఆమోదించింది.

శాసనమండలి నాయకులు శ్రీ తోట రామస్వామి సభలో తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.

ఒప్పందంపట్ల అన్ని రాజకీయ పార్టీలు హర్షం ప్రకటించాయి. భారత సోవియట్‌ల మధ్య పరస్పర రక్షణ ఏర్పాట్లు చేసుకొనేందుకు ఈ ఒప్పందం అవకాశం కల్పించ గలదని, చారిత్రాత్మకమైన ఈ ఒప్పందాన్ని రాష్ట్ర ప్రజలందరు ఆమోదించారని అన్ని ప్రతిపక్షాల నాయకులు అన్నారు

తీర్మానంపై కమ్యూనిస్టు పక్షనాయకుడు శ్రీ వై. వి. కృష్ణారావు మాట్లాడుతూ క్రింది విధంగా తెలియ చేశారు.

భారత్-సోవియట్‌లమధ్య కుదిరిన మైత్రి శాంతి, సహకారాల ఒప్పందం సర్వత్రా ఆనందంతో స్వీకరించవలసిన సువార్త. బంగ్లాదేశ్ సమస్య రాజతోస్సామ్రాజ్యవాద పెట్టుబడిదారి దేశమైన అమెరికానుండి చైనానుండి ఆయుధ సహాయం పొందుతున్న పాకిస్తాన్ భారతదేశంపై దాడిచేస్తానని బెదిరిస్తున్నది. ఈ లాంటి సమయంలో భారత సోవియట్‌లమధ్య మైత్రి ఒప్పందం కుదరటం ఎంతో విలువైన విషయం.

ఒప్పందాన్ని ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి తరపున బలపరుస్తున్నాను.

బంగ్లాదేశ్ ప్రజలపై యాహ్యాఖాన్ చేస్తున్న ఘాతుకాలను భారతదేశం అమెరికా సామ్రాజ్యవాదుల దృష్టికి తెచ్చి పాకిస్తాన్‌కు ఆయుధ సరఫరాను ఆపవేయవలసిందిగా కోరింది. అయితే గతంలో యివ్వవలసిన ఆయుధాలను మాత్రమే యిప్పుడు సరఫరా చేస్తున్నామని అమెరికా వాదిస్తున్నది. అమెరికా - చైనాల అండతో యాహ్యాఖాన్ భారత దేశాన్ని బెదిరిస్తున్నాడు ఈలాంటి సమయంలో ఒప్పందం కుదరటం భారత ప్రజలకు ఊరట ఆనందాన్ని కలిగించింది.

సోవియట్ దేశం ప్రపంచంలో శాంతిని నెలకొల్పడానికి సర్వదా కృషి సల్పుతున్నది అంతేకాక శాంతికోసం పోరాటం జరిపే వారికి అండగా వుంటున్నది. 1965 వ సంవత్సరంలో పాకిస్తాన్ భారత దేశంపై జరిపిన దురాక్రమణ యుద్ధంలో సోవియట్ యూనియన్ భారత దేశానికి అండగా నిలిచింది.

భారత-సోవియట్ దేశాలమధ్య ఒప్పందం మనదేశ భౌగోళిక పరిస్థితుల దృష్ట్యా, సార్వభౌమాధికార సమగ్రతల దృష్ట్యా చరిత్రలో నూతనాధ్యాయం. ఈ ఒప్పందం దృష్ట్యా బంగ్లాదేశ్ లోని స్వతంత్రపోరాటం ముందుకు పోగలదు.

మార్క్సిస్టుపక్షం సభ్యులు శ్రీ దాసరయ్య మాట్లాడుతూ ఒప్పందాన్ని హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నానని అన్నారు. ఈ ఒడంబడిక శాంతి, స్నేహం, సార్వభౌమత్వాన్ని కాపాడుకునే ఒడంబడిక అన్నారు.

జనసంఘ సభ్యులు శ్రీ అచ్యుత రామరాజు ఒప్పందాన్ని ఆహ్వానించారు

శ్రీయుతులు సుధాకర్ (టి. పి. యస్) రాజగోపాలనాయుడు (స్వతంత్ర) యస్. నాగభూషణం (సిండికేట్) వి. వి. రాఘవాచారి (ఉపాధ్యాయులు) యం. గిరిధరరావు (పట్టభద్రులు) కె కోటేశ్వరరావు (యస్. డి. యఫ్) తదితరులు ఒప్పందంపట్ల హర్షాన్ని వెల్లడిస్తూ ప్రసంగించారు

సభాధ్యక్షులు శ్రీ పి. రంగారెడ్డి కూడా సభ్యుల అభిప్రాయాలతో ఏకీభవించారు.

హత్యాకాండ

(1వ పేజీ తరువాయి)

డిమాండ్ చేశారు

మార్క్సిస్టు సభ్యులు శ్రీ కె.సి. హాల్దార్ మరికొంతమంది తీసుకువచ్చిన సావధాన తీర్మానంపై సభ నేడు చర్చిస్తుంది.

అసనసోల్ జైలులో కాల్పులపై దర్యాప్తు జరిపేందుకు జుడీషియల్ కమిషన్‌ను నియమించనున్నట్లు హోంశాఖ సేట్ మంత్రి శ్రీ రామ్‌నివాస మిర్ధా చేసిన ప్రకటన కోపోద్రిక్తులైన సభ్యులను సంతృప్తి పరచలేదు

పశ్చిమ బెంగాల్ జైళ్ళ పరిపాలనా యంత్రాంగం పని తీరుపై సమగ్ర దర్యాప్తు జరిపించాలన్న సభ్యుల సూచనను మంత్రి అంగీకరించారు. ఈ విషయం దర్యాప్తు జరిపేందుకు ఒక ఉన్నతాధికార సంఘాన్ని నియమించాల్సిన అవసరాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఆయన చెప్పారు.

జైళ్ళలోని రాజకీయ ఖైదీలపై జరుగుతున్న దారుణ హత్యాకాండ, ఖైదీల అభిప్రాయాలతో ఏకీభవించని ప్రజలనుకూడా తీవ్రంగా ఆందోళనపరుస్తున్నదని శ్రీ త్రిదిబ్ చౌదరి (ఆర్. యస్. పి.) అన్నారు. జైళ్ళలో కాల్పులకు నిరసనగా చివరకు కాంగ్రెస్‌పార్టీ కూడా హర్తాళ్‌కు పిలుపిచ్చిందని అయన అన్నారు

చరిత్రాత్మక ఒప్పందం

భూపేష్ వ్యాఖ్య

న్యూఢిల్లీ, ఆగస్టు 9

భారత్ - సోవియట్ మైత్రీ ఒప్పందం చారిత్రాత్మకమైనదని కమ్యూనిస్టు పార్టీ నాయకులు శ్రీ భూపేష్ గుప్తా నేడిక్కడ అన్నారు.

శాంతి, మైత్రి, సహకారం సూత్రాలు సురక్షితంగా భద్రపరచబడటమేగాక ఈప్రాంతంలోను, ప్రపంచంలోను శాంతి, భద్రతల సంరక్షణకు ఆచరణాత్మకమైన చర్యలను తీసుకోవడానికి యిది అవకాశం కల్పిస్తుందని ఆయన పేర్కొన్నారు.

తమ స్వంత ప్రయోజనాలకు, ఉమ్మడి భద్రతలకు సంబంధించి నూతనంగా స్వాతంత్ర్యం పొందిన శాంతికాముక, అలీన దేశాలు తమ సంబంధాలను రూపకల్పన చేసుకునేందుకు ఒకమార్గదర్శకంగా యీ ఒప్పందం వుంటుందని శ్రీ గుప్తా అన్నారు.

జ్యోతిర్మయి బాసు వ్యాఖ్య

సోషలిస్టు దేశాలతో భారత్‌ను సన్నిహితం చేసే ఏ చర్య అయినా హర్షించదగినదని మార్క్సిస్టు పార్లమెంటు సభ్యులు శ్రీ జ్యోతిర్మయిబాసు అన్నారు,

సాదిక్ హర్షం

ప్రపంచ- శాంతి సాధనకు అధిక ప్రాముఖ్యత గల మైత్రి ఒప్పందమని కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ జి. యం. సాదిక్ భారత్- సోవియట్ ఒప్పందాన్ని అభివర్ణించారు.

బంగ్లాదేశ్‌లో వచ్చిన తాజా పరిణామాలు, పాకిస్తాన్ యుద్ధ బెదిరింపుల దృష్ట్యా రెండు దేశాలు పరస్పరం సంప్రతించి, సహాయాన్ని అందచేసుకునే ఈ ఒప్పందానికి ఎక్కువ ప్రాముఖ్యత వుంటుందని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్య శక్తులు ఈ ప్రాంతంలో మానవ హక్కులను పాశవికంగా అణచివేసే యుద్ధశక్తులకు వ్యతిరేకంగా సంఘటితపడటాన్ని ఒప్పందం ప్రతిబింబిస్తుందని ఆయన వివరించారు.

విభిన్న వ్యాఖ్యలు

న్యూఢిల్లీ ఆగస్టు 9

వివిధ రాజకీయాభిప్రాయాలుగల రాజకీయ నాయకులు మొత్తం దాదాపు అందరూ ఇంత సోవియట్ ఒప్పందాన్ని హర్షించారు. అయితే జనసంఘ్ సిండికేట్ స్వతంత్రపార్టీల వారు సహజంగానే ఎటువంటి ఆసక్తిని వ్యక్తంచేయలేదు. వామపక్ష ప్రజాతంత్ర శక్తులు, పార్టీల నాయకులు ఈఒప్పందం పట్ల అమితానందం ప్రకటించారు. కొత్తగా ఏర్పడ్డ సోషలిస్టుపార్టీ మాత్రం ఇప్పుడే వ్యాఖ్యానించ చెయ్యలేదు. అయితే పాకిస్తాన్ యుద్ధ సన్నాహాలు సాగుతున్న ఈ సమయంలో సోవియట్‌తో ఒప్పందం అత్యంత అవసరమని అందరూ భావించారు

స్వతంత్రపార్టీనాయకుడు శ్రీ రాజాజీ ఈ ఒప్పందాన్ని హర్షించారు బ్రిటన్ కూడా ఇలాగే ఒప్పందం కుదుర్చుకోవాలని అన్నారు

మార్క్సిస్టుపార్టీ నాయకులు శ్రీనంబూద్రిపాద్, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా భారత్ - సోవియట్ యూనియన్ ఒప్పందం కుదుర్చుకోవాలని అదే సమయంలో చైనాతో ప్రయోజనకరమైన సంభాషణలను ప్రారంభించుకొనేట్లు ఉండాలని భావించారు.

ఒప్పందం భారతజాతీయ ప్రయోజనాలకు మంచిదైనట్లయితే ఈ ఒప్పందానికి తాము వ్యతిరేకంగాలేమని వాజపాయ్ చెప్పు కున్నాడు

సోవియట్ యూనియన్ తన ప్రయోజనాల కోసం భారత్‌తో ఒప్పందం చేసుకుందని ధ్వనించేలా ఆయన వ్యాఖ్యానించారు. మాజీ విదేశాంగమంత్రి శ్రీ చాగ్లా వ్యాఖ్యానిస్తూ అలీన విధానం దీనితో "మరణించిందని" అయితే అందుకు తాను విచారించటం లేదని అన్నారు. చాలా కాలం తర్వాత మంచివార్త విన్నానని ఆయన హర్షించారు

శ్రీ కృష్ణమీనన్ వ్యాఖ్యానిస్తూ ఇది చాలా ఆరోగ్యకరమైన పరిణామమని హర్షించారు

సిండికేట్ నాయకులు శ్రీ కామరాజ్ తన హర్షం తెలిపారు.

సర్వోదయ నాయకులు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఆగ్నేయ ఆసియాలో శాంతి ప్రతిష్టాపనకు ఇది తిరుగులేని హామీ అని హర్షించారు.

స్వతంత్రపార్టీ నాయకులు శ్రీ రంగా తమ హర్షం తెలిపారు

ఆంగ్లో ఇండియన్ నాయకుడు ఫ్రాంక్ ఆంథోని వ్యాఖ్యానిస్తూ 'కనీసం ఒక్క సైనిక పరమైన మిత్రుడైనా ఇప్పుడు మన పక్షాన ఉన్నాడని నాకు ఆనందంగా ఉంది' అన్నారు.

కొత్తగా ఏర్పడిన సోషలిస్టు పార్టీ మాత్రం ఏ విధమైన వ్యాఖ్య చెయ్యలేదు ఒప్పందాన్ని జాగ్రత్తగా 'అధ్యయనం' చేసి వ్యాఖ్యానిస్తా మన్నారు

ఎ. ఐ. టి. యు. సి. హర్షిస్తూ భారత ఉపఖండంలో శాంతి సుస్థిరతకు అత్యంత ప్రాధాన్యతగల ఒప్పందం అని పేర్కొన్నది.

బీహారు ముఖ్యమంత్రి శ్రీ భోలాపాశ్వాన్ శాస్త్రి తన హర్షం ప్రకటిస్తూ ఇది "శాంతి ప్రజాస్వామ్య, సోషలిస్టు శక్తుల సమీకరణ దిశగా గొప్ప చర్య" అని తెలిపారు

'తమ దేశంలో ప్రజాస్వామ్య పునరుద్ధరణకై సైనిక నియంతృత్వంపై పోరాడేవారికి ఇది గొప్పబలాన్నిస్తుంది అన్నారాయన

మార్క్సిస్టు నాయకుడు శ్రీ ఎ కె. గోపాలన్ వ్యాఖ్యానిస్తూ గోమికో భారత్ పర్యటన ఒప్పందం, నిజానికి భారత్‌కు ప్రయోజనకారి అని తెలిపారు.

"ఈ ఒప్పందంవల్ల భారత్ సోవియట్ చేతులలోకి వెళ్ళినట్లా? అని ఒకరు ప్రశ్నించగా ఆ అభిప్రాయాన్ని ఆయన తిరస్కరించారు.

పార్లమెంట్ సభ్యులు శ్రీ జోకిమ్ ఆల్వా వ్యాఖ్యానిస్తూ చైనా అమెరికాల పత్తాసుతో భారత్ పై యుద్ధం చేస్తానంటూ పాక్ చేస్తున్న బెదిరింపులు ఇక ఆగిపోయినట్లేనని చెప్పారు.

1965 లో సోవియట్ ప్రధాని బుల్గానిన్ (బ్రిటన్ ఫ్రాన్స్ ఇజ్రాయిల్‌లకు చేసిన హెచ్చరికతో శ్రీ ఆల్వా ఈ ఒప్పందాన్ని పోల్చారు.

భారత్ వాణిజ్య పారిశ్రామిక మండలి అధ్యక్షులు శ్రీ కామానియా తమ హర్షం ప్రకటించారు.

పీలు మోడీ

స్వతంత్రపార్టీ నాయకులు శ్రీ పీలు మోడీ అసలు ఈ ఒప్పందమే అనవసరం అన్నారు. ఒప్పందంపై సంతకం చెయ్యటం వల్ల భారత్ తన విధానాన్ని పూర్తిగా వదులుకొందన్నారు.

ముస్లింలీగ్ నాయకుడు శ్రీ ఇబ్రాహీం సులేమాన్ వ్యాఖ్యానిస్తూ భారత్‌కు ప్రత్యామ్నాయం లేదన్నారు అయితే ఈ ఒప్పందంవల్ల పరిస్థితి సుస్థిరమౌతుం దన్నారు.

సిండికేట్ నాయకుడు శ్రీ గురుపాద స్వామి వ్యాఖ్యానిస్తూ ప్రభుత్వం ఈ ఒప్పందం విషయమై ఇంకా చెప్పాల్సి ఉందన్నారు ఇది దేశ విదేశాంగ విధానంలో ప్రధానమైన పరిణామం అన్నారు.

ఫార్వర్డ్‌బ్లాక్ నాయకుడు శ్రీ చిత్తబాసు ఈ ఒప్పందానికి చాలా ప్రాధాన్యత ఉంద న్నారు

ఆర్. ఎస్. పి. నాయకుడు శ్రీ త్రిదిబ్ కుమార్ చౌదరి వ్యాఖ్యానిస్తూ దీని వల్ల జాతి స్వేచ్ఛకు భంగం కలగరాదని ఆశాభావం వ్యక్తం చేశారు.

జనసంఘ్ నాయకుడు శ్రీ బలరాజ్ మధోక్ వ్యాఖ్యానిస్తూ జపాన్, ఆస్ట్రేలియా, ఇజ్రాయిల్‌లతోకూడా భారత స్నేహ సంబంధాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు

పి.యస్.పి.యస్.యస్.పిల విలీనం చెల్లదు

వివిధరాష్ట్రాల పి.యస్.పి. నాయకుల ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 9

పి. యస్. పి. యస్. యస్. పి ల విలీనం చెల్లదని, ఆమోదయోగ్యమైనది కాదని బీహారు, ఉత్తరప్రదేశ్, కేరళలకు చెందిన అనేకమంది పి. యస్. పి నాయకులు నేడిక్కడ ఒక పత్రికాగోష్ఠిలో ప్రకటించారు.

పి. యస్. పి. యస్. యస్. పి. ల విలీనం ప్రకటన వెలువడిన అర్థగంట లోపుగానే పై రాష్ట్రాలకు చెందిన నాయకులు పత్రికా గోష్ఠి జరిపి తమ అసంగీకారాన్ని వ్యక్తపరుస్తూ పత్రికా ప్రకటన విడుదల చేశారు,

పి. యస్. పి. ప్రత్యేకమైన పార్టీగా కొనసాగుతుందని యీ నాయకులు రెండు రోజులపాటు జరిపిన చర్చల అనంతరం ప్రకటించారు.

పార్టీని పునర్నిర్మించడానికి, వచ్చే మాసంలో తిరువనంతపురంలో వార్షిక సదస్సును జరపడానికి 9 మందితో తాత్కాలిక కమిటీని నియమించినట్లు ఆ ప్రకటన తెలిపింది.

షణ్ముఖవాడి మహాసభ రూపొందించిన విధానాలు, ఆదర్శాలను దృష్టిలో పెట్టుకొన్నపుడు విలీనం నిర్ణయం నీచమైనదని అన్నారు.

ప్రజాతంత్ర సోషలిస్టు ఉద్యమం, జాతీయ ప్రయోజనాల దృష్ట్యా విలీనం నిర్ణయాన్ని సవాలు చెయ్యాలి ప్రజాతంత్ర, అభ్యుదయకర శక్తులను అధికారం నుంచి దించివేయడానికిగాను ప్రజాతంత్ర వ్యతిరేక, జాతీయ వ్యతిరేక, సోషలిస్టు వ్యతిరేక శక్తులతో చేరిన శక్తులను మనం అనుసరించరాదని వారన్నారు.

పంజాబ్ ఎస్.ఎస్.పి అధ్యక్షుని రాజీనామా

మోగా, ఆగస్టు 9

పంజాబ్ ఎస్. ఎస్. పి. అధ్యక్షులు శ్రీ చరణ్‌దాస్ హూయు, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి, కాంగ్రెసులో చేరారు.

మైత్రీ ఒప్పందంపై కెనెడీ వ్యాఖ్య

కలకత్తా ఆగస్టు 10

అమెరికా డెమోక్రాటిక్ పార్టీకి చెందిన సెనెటర్ ఎడ్వర్డ్ కెనెడీ భారత్-సోవియట్ మైత్రీ ఒప్పందంపై నేడిక్కడ వ్యాఖ్యానిస్తూ "భారతదేశం" జాతీయ ప్రయోజనాలను, లక్ష్యాలను కాపాడుకోవలసి వుంది. అంతేకాక ప్రత్యేకంగా భద్రత అవసరాలను తీర్చుకోవలసి వున్నది" అని అన్నారు

శరణార్థుల సమస్యను పరిశీలించేందుకు ఇక్కడకు వచ్చిన వెంటనే విమానాశ్రయంలో విలేకరుల ప్రశ్నకు సమాధానమిస్తూ ఇక్కడవున్న శరణార్థులు మానవతా సమస్యల పట్ల సోవియట్ యూనియన్ సమానంగా ఆసక్తి కలిగివున్నదని భావిస్తున్నానని అన్నారు.

"సైనిక రంగంలో అమెరికాతో సోవియట్ యూనియన్ సవాలు చేయదని, 75 లక్షల శరణార్థుల దారిద్ర్యాన్ని తొలగించటంలోనే అమెరికాతో సవాల్ చేస్తుందని ఆశిస్తాను".

"అటువంటి సవాలుచేస్తే దానిని అంగీకరిస్తాం" అని అన్నారు కెనెడీ

పశ్చిమ బెంగాల్‌లోని శరణార్థుల శిబిరాలలో కెనెడీ రెండు రోజులపాటు పర్యటిస్తారు.

విమానాశ్రయంలో కేంద్రమంత్రి సిద్ధార్థ శంకర రే, అమెరికా కాన్సల్ జనరల్ హెర్బెర్ట్ గోర్డన్ తదితరఅధికారులు కెనెడీకి స్వాగతం చెప్పారు.

భారతదేశంలో తాను పర్యటించటం ఇదే ప్రథమమని, యీ పర్యటన ఫలప్రదంగా వుండగలదనే ఆశాభావాన్ని ప్రకటించారు.

భారతదేశంలో వున్న 75 లక్షల శరణార్థుల దారిద్ర్యం, అసహాయత, నిరుద్యోగాన్ని కొంతమేరకైనా తాను, అమెరికా తొలగించవలసిన అవసరాన్ని ఆయన ప్రకటించారు

రోజర్స్ వ్యాఖ్య

అమెరికా విదేశాంగమంత్రి విలియం రోజర్సు భారత-సోవియట్ మైత్రి ఒప్పందంపై వ్యాఖ్యానిస్తూ ఒప్పందం మంచిప్రభావాన్ని కలుగ చేస్తుందని అన్నారని అమెరికా రేడియో పేర్కొన్నది

న్యూయార్కులో నిన్న విలేకరుల ప్రశ్నలకు సమాధానమిస్తూ రోజర్సు పైవిధంగా అన్నారు.

హిరేన్ ముఖర్జీ

(1 వ పేజీ తరువాయి)

వారిని ఆయన నిశితంగా ఖండించారు.

కృష్ణమీనన్

బంగ్లాదేశ్, తూర్పుజర్మనీ, ఉత్తర వియత్నాం ప్రభుత్వాలనుగుర్తించడంలో ఈ ఒప్పందం భారత్‌కు ఎలాంటి ప్రతిబంధకం కల్పించబోదని శ్రీ కృష్ణమీనన్ అన్నారు.

సమానత్వ ప్రాతిపదికపై ఈ ఒప్పందం కుదుర్చుకోవడం జరిగిందని, ఇది భారత్-సోవియట్ సంబంధాలలోనే ఒక ఉజ్జ్వల ఘట్టమని ఆయన పేర్కొన్నారు.

తూర్పు జర్మనీ ప్రభుత్వాన్ని వెంటనే గుర్తించాలని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఎల్ కె సిన్హా డిమాండ్ చేశారు.

భారత్-సోవియట్ ఒప్పందం - శాంతి సంరక్షణా ప్రయత్నంలో సాధించిన ఒక "చారిత్రాత్మక విజయమని" కాంగ్రెస్ సభ్యుడు శ్రీ బి ఆర్. భగత్ అభివర్ణించారు

స్వేచ్ఛను రక్షించడానికి, హత్యాకాండను ఆపడానికి ఈఒప్పందంలో ఎలాంటి ప్రతిపాదనలు లేవని సిండికేట్ నాయకుడు శ్రీ మిశ్రా అన్నారు.

ఉపఖండంలోనేకాక యావత్ ప్రపంచంలోనే శాంతిని సంరక్షించడానికి ఈఒప్పందం ఉపయోగపడుతుందని కాంగ్రెసు సభ్యులు శ్రీ వి. వెంకటసుబ్బయ్య వ్యాఖ్యానించారు.

ఒప్పందం చేసుకున్నందుకు ఆయన భారత ప్రభుత్వాన్ని అభినందించారు.

అంతకుముందు మార్క్సిస్టుపార్టీ నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ చర్చను ప్రారంభిస్తూ ఒప్పందం పట్ల హర్షాన్ని ప్రకటించారు ఆసియాలో పొరుగు దేశాలతో ప్రత్యేకంగా చైనాతో భారత్ సంబంధాలను పటిష్టవంతం చేయవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

ఒప్పందం దీనితోనే అంతం కాకూడదు మనది ఆసియాలో పెద్ద దేశం ఇతర ఆసియా దేశాలతో మన సంబంధాలు పటిష్టవంతం చేసుకోవాలి అని ఆయన పేర్కొన్నారు.

ఒప్పందం పట్ల స్థూలంగా ఆమోదాన్ని తెలియజేస్తూ, భారత్‌తో యుద్ధం చేసే ఏ దేశానికైనా సోవియట్ ఆయుధాల సహాయం చేయదనే అర్టికల్ 9 పట్ల ప్రత్యేకంగా హర్షం ప్రకటించారు. బంగ్లాదేశ్‌ను ప్రభుత్వం గుర్తించటంలో ఇది పెద్ద అడ్డంకిని తొలగిస్తుం దన్నారు అందువలన ప్రభుత్వం ఈ విషయంలో నిర్ణయాత్మకంగా చర్య తీసుకునేందుకు యిక వెనుకాడరాదన్నారు.

విదేశాంగమంత్రి శ్రీస్వరణ్‌సింగ్ సభలో తీర్మానాన్ని ప్రతిపాదించారు.

పూల సుబ్బయ్య

(1 వ పేజీ తరువాయి)

వి. కె. రావు మాట్లాడుతూ పెట్టుబడిదారీ సమాజంలో ధనికులకే మొత్తం ఫలితాలు లభిస్తున్నాయని మన రాష్ట్రంలో సహకార సంస్థలు ఋజువు చేశాయన్నారు

ఎ. శేషావతారం (మార్క్సిస్టుపార్టీ) మాట్లాడుతూ అధికారపార్టీ చేతుల్లోకి కో-ఆపరేటివ్ రంగం మారిందని అన్నారు.

రాష్ట్రంలో మార్కెటింగ్ సొసైటీల నిర్వహణను తెలంగాణా ప్రజాసమితి సభ్యులు శ్రీ ఆర్. మాధవరావు విమర్శించారు.

వి. లింగారెడ్డి, బాల రామనాథంలు (కాంగ్రెసు) సహకార సంస్థలు పనిచేయవలసిన రీతిలో పనిచేయటంలేదని అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు.

చర్చకు సహకారశాఖామంత్రి శ్రీ రొండా నారపరెడ్డి సమాధానమిస్తూ సహకార సంస్థల పని తీరును మెరుగుపరచవలసిన అవసరం వున్నదని అంగీకరించారు. చర్చల దృష్ట్యా సాధ్యమయితే ప్రస్తుత సమావేశంలోనే చట్టాన్ని సవరించేందుకు లెజిస్లేటివ్ పరిపాలన సంబంధ విషయాలను పరిశీలించటం జరుగుతున్నాయన్నారు

మంత్రి సమాధానం అనంతరం సభ పద్దులను ఆమోదించింది.

రాజ్యాంగ సవరణ

(1వ పేజీ తరువాయి)

అడ్డుగా వుండరాదనేది స్పష్టం.

గోలక్‌నాథ్ కేసులో సుప్రీంకోర్టు నిర్ణయం వలన సృష్టించబడిన ఇబ్బందులను తొలగించే ఉద్దేశంతో ఈ బిల్లు తీసుకురావటం జరిగిందన్నారు.

ప్రజలు తమ కొరకు రాజ్యాంగాన్ని సృష్టించుకున్నారు. అందువలన వారి ఆకాంక్షలకు అనుగుణంగా రాజ్యాంగం వుండాలి. రాజ్యాంగం లక్ష్యాలు రాజకీయ ఆర్థిక, సామాజిక సమానత్వాన్ని సాధించటం. అందుకు అడ్డంకిగా వున్న వాటిని తొలగించాలి అని పేర్కొన్నారు.

రాజ్యాంగంలోని 368 ఆర్టికల్ కల్పిస్తున్న అధికారాల మేరకు రాజ్యాంగాన్ని సవరించదానికి 24 వ సవరణబిల్లు ప్రవేశపెట్టబడిందని. ఆ బిల్లును లోక్‌సభ ఆమోదించిందని శ్రీ గోఖలే స్పష్టీకరించారు

ఉభయసభలు ఆమోదించిన తర్వాత రాష్ట్రపతిగారు తప్పకుండా ఆ బిల్లును ఆమోదించాలని ఆ బిల్లు స్పష్టంగానిర్దేశిస్తున్నదని ఆయన తెలిపారు.

ఆ సందర్భంలో జనసంఘ్ స్వతంత్ర సభ్యులు లేచి మరి రాష్ట్రపతిని ఎందుకు రద్దు చేయరు? అని ప్రశ్నించారు.

రాష్ట్రపతికి సొంతంగా ఎలాంటి అధికారాలు లేవు మంత్రిమండలి సలహా మేరకు మాత్రమే రాష్ట్రపతివ్యవహరించవలసి వుంటుంది అని శ్రీ గోఖలే స్పష్టీకరించారు.

పార్లమెంటునే నమ్మలేకపోతే ఇంక దేన్ని నమ్ముతారు ప్రజలు? ప్రజల సహకారాన్ని కోల్పోయిన తర్వాత ఏ రాజ్యాంగమూ మనల్ని రక్షించలేదు అని ఆయన అన్నారు.

ప్రజలు కోరుకుంటున్న ప్రగతిని సాధించటంలో ఎంత గొప్పఅధికారమైనాసరే అడ్డు రాకూడదు అని ఆయన హెచ్చరించారు.

న్యాయవాది ఏర్పాటుకు ముజిబ్ నిరాకరణ

రావల్పిండి, ఆగస్టు 10

రేపు సైనిక కోర్టులో విచారించబడే షేక్ ముజిబుర్ రహ్మాన్ న్యాయవాదిని పెట్టుకునేందుకు నిరాకరించారు

రహస్యంగా తనపై విచారణజరిపే ట్రిబ్యునల్ తనపై తీర్పుచెప్పే స్థాయి లేదని ముజిబ్ అన్నట్లు విశ్వసనీయ వర్గాలు తెలియ చేశాయి.

హైదరాబాద్‌లో నేడు

సాయంత్రం 6-30 గంటలకు వై. ఎం. సి. ఏ. హాలులో ఇస్కస్ ఆధ్వర్యాన 'భారత్-సోవియట్ శాంతి మైత్రి ఒప్పందం'పై సభ జరుగుతుంది. జస్టిస్ చిన్నపరెడ్డి అధ్యక్షత వహించే ఈ సభలో స్పీకర్ శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ప్రసంగిస్తారు.



ANDHRA CHRISTIAN COLLEGE
GUNTUR

I. Prescribed application forms for admission to M. A. History can be had on payment of Rs. 3/- at the college counter or by sending Rs. 3-50 P. by M. O. to the principal of the college.

All applications for admission with the necessary enclosures are to reach the Principal, before 21-8-1971.

II. Students selected for admission into I B. A, & B. Sc. will be intimated by Post, by Saturday, the 14th of August, 1971.

Sciences in English medium and Humanities in Telugu medium.

(Sd.) Dr. M. G. THOMAS,
Principal.



సోవియట్‌లో కమ్యూనిస్టు సమాజ నిర్మాణ కృషి

విజయవాడ, ఆగస్టు 9

కమ్యూనిస్టు సమాజ నిర్మాణానికై సోవియట్ యూనియన్‌లో జరుగుతున్న కృషిని వివిధ సమస్యలను అధ్యయనం చేసేనిమిత్తం సోవియట్‌లో వివిధ రిపబ్లిక్‌లను సంవత్సర కాలంపాటు పర్యటించి వచ్చిన శ్రీ ఈడ్పుగంటి నాగేశ్వరరావు నేడిక్కడ సవివరంగా తెలియజేశారు.

విశాలాంధ్ర ఆవరణలో ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశానికి "విశాలాంధ్ర" సంపాదకులు శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ అధ్యక్షత వహించారు.

1917 విప్లవ అనంతరం 54 సంవత్సరాల స్వల్ప కాలంలో సాధించిన విప్లవ ప్రగతిని తెలియజేస్తూ శ్రీ ఈడ్పుగంటి ఇలా అన్నారు.

- "సోవియట్ యూనియన్‌లో అన్ని స్థాయిలలోనూ సోషలిస్టు సమాజ నిర్మాణం పూర్తయింది. కమ్యూనిస్టు సమాజ నిర్మాణంపై నిర్మాణాత్మకమైన కృషి జరుగుతున్నది.

ఇందుకవసరమైన శాస్త్రీయ, సాంకేతిక పరిజ్ఞానంతో భౌతిక పునాదిని ఏర్పరుచుకోవటం, ప్రజల మధ్య కమ్యూనిస్టు సంబంధ బాంధవ్యాలను నెలకొల్పటం, నూతన కమ్యూనిస్టు మానవుని సృష్టించటం జరుగుతున్నది.

భౌతిక పునాదిని కల్పించటానికై ప్రజల సృజనాత్మక శక్తిని వికసింపచేసే ప్రణాళికను సోవియట్ [illegible] చేస్తున్నది. పెట్టుబడిదారి ప్రపంచానికి భిన్నంగా కార్మికులే యంత్రాలను కనుగొని [illegible] దలకు దోహదం చేస్తున్నారు. ప్రస్తుతం ఉద్యోగులను [illegible] 18 గంటల్ని [illegible]. 1980 నాటికి ప్రతి కుటుంబానికి ఇతోధిక సౌకర్యాలు కల్పించేందుకు ఎంతో కృషి జరుగుతున్నది.

ప్రజలమధ్య కమ్యూనిస్టు సంబంధాలు నెలకొంటున్నాయి. ఫాక్టరీ మేనేజరు, కార్మికులమధ్యగల అన్యోన్యతను వివరించేందుకు నాకు మాటలు చాలవు. ఫ్యాక్టరీ ఉత్పత్తి నిర్ణయంలోను, క్రమ శిక్షణలోను కార్మికుల అదే ఆధిపత్యం.

నూతన కమ్యూనిస్టు మానవుని సృష్టికై పయనీర్ క్యాంపులనుండి ట్రేడ్ యూనియన్ స్థాయివరకు సిసలైన కమ్యూనిస్టుగా రూపొందేందుకై తక్కువ శిక్షణ ఇవ్వటం జరుగుతున్నది. చిన్న పిల్లలు విద్యానగరిలో పయనీరు క్యాంపులో అంతర్జాతీయత వెల్లి విరుస్తున్నది.

అందరికోసం ఒక్కడూ, ఒక్కడికోసం అందరూ అనే లక్ష్యంకోసం ప్రతిఒక్కరూ కృషి చేస్తున్నారు. ప్రతిఒక్కరూ మార్క్సిజం, లెనినిజాన్ని తమ తమ స్థాయిలలో అధ్యయనం చేస్తున్నారు.

కార్మికులకు కిరుల శానిటోరియమ్, రెస్ట్‌హౌస్ సౌకర్యాలను ఏర్పరచిన సోవియట్ యూనియన్‌లో స్త్రీకి అత్యంత [illegible] ఇవ్వబడుతున్నది.

అనేక సమస్యలను విపులంగా అధ్యయనం చేసుకొని వివరించిన శ్రీ నాగేశ్వరరావుకు శ్రీ శ్రీకృష్ణ తమ అభినందనలు తెలియజేశారు.

అగర్తలాలో కర్ఫ్యూ

పాక్ కాల్పులదృష్ట్యా

అగర్తల, ఆగస్టు 9

భారత సరిహద్దు గ్రామంపై పాకిస్తాన్ ఎడతెగకుండా కాల్పులు జరుపుతున్నందున అంతర్జాతీయ సరిహద్దుకు [illegible] అగర్తల నగరంలో మున్సిపల్ ప్రాంతంలో నేడు కర్ఫ్యూ విధించారు. 3 రోజులపాటు రాత్రిపూట కర్ఫ్యూ ఉంటుంది. ఈ నెల 5, 6, 7 తేదీల్లో త్రిపురలో కాల్పుల్లో కనీసం ఆరుగురు భారతీయులు మరణించారని తెలియవచ్చింది. విజయ్ కమలసాగర్, కైలాష్ ప్రాంతాలలో కూడా పాక్ సైన్యం కాల్పులు జరిపింది. సోనామూర్ పట్టణంపై ఆగస్టు 7న పాక్ కాల్పులలో ఇద్దరు భారతీయులు మరణించారు.

పశ్చిమ పాకిస్తాన్ రజాకార్ల కాల్పులలో గోపాల నగర్ ప్రాంతంలో చిన్న ఒక శరణార్థి గాయపడ్డాడు. జాయ్‌పూర్ గ్రామంలో మరో ముగ్గురు ఒక బాంబు పేలి తీవ్రంగా గాయపడ్డారు.

పశ్చిమ బెంగాల్ ఓటర్ల జాబితా

కలకత్తా, ఆగస్టు 9

పశ్చిమ బెంగాల్ ఓటర్ల జాబితాను డిసెంబరులోగా సవరించడం జరుగుతుందని ఎన్నికల ప్రధానాధికారి శ్రీ ఎస్. పి. సేన్‌వర్మ నేడిక్కడ చెప్పారు. ఈ సవరణ [illegible] త్వరలో తయారు చేయబడిన ఓటర్ల జాబితా ఆధారంగా జరుగుతుందని ఆయన చెప్పారు.

బంగ్లాదేశ్ శరణార్థుల ప్రవేశం ఫలితంగా ఎన్నికల జాబితా తయారీలో ఎదురైన సమస్యలను గురించి పరిశీలన రెండు రోజులు జరిపిన తర్వాత ఢిల్లీకి వెళుతూ డండం విమానాశ్రయంలో శ్రీ సేన్‌వర్మ పై విషయం తెలియజేశారు. గత సంవత్సరం జాబితా ఆధారంగా కొత్త ఓటర్ల జాబితాను తయారు చేయడంవల్ల భారత పౌరులుకాని కొంది శరణార్థుల లిస్టును అవసరం తప్పుతుందని ఈయన అన్నారు.

ప్రధానిపై ప్రజాసమితి సభ్యుని ఆరోపణలు

శాసనసభలో తిరిగి ప్రస్తావన

హైదరాబాద్, ఆగస్టు 9

ప్రధానిని గురించి తెలంగాణా ప్రజాసమితి సభ్యులు శ్రీ టి. పురుషోత్తమరావు రెండు రోజుల క్రితం చేసిన ఆరోపణ నేటి శాసనసభలో తిరిగి ప్రస్తావనకు వచ్చింది.

నిన్న ఆర్థికమంత్రి బడ్జెట్‌పై చర్చకు సమాధానమిస్తూ ప్రజాసమితి సభ్యులు పలు ఇచ్చిన అభిప్రాయాలలో వైరుధ్యం వున్నదని, దానిని స్పష్టం చేయాలని కోరుతున్నానని అన్న విషయాన్ని నేడు ప్రశ్నోత్తరాల సమయములో లేవనెత్తిన వెంటనే స్పీకరు దృష్టికి ప్రజాసమితి సభ్యులు శ్రీ మదన మోహన్ తీసుక వచ్చారు.

ప్రజా సమితికి సంబంధించినంతవరకు సమగ్ర పథకం విషయమై వైరుధ్యమేమీ లేదని, ఈ విషయంలో ప్రధాని సలహాకు కట్టుబడి ఉంటామని శ్రీ మదన్ మోహన్ తెలిపారు. అలాగే ప్రధాని సలహాకు ఆర్థికమంత్రి, కాంగ్రెసుపార్టీ కట్టుబడి ఉంటారా అని ఆయన ప్రశ్నించారు.

ప్రధానికి సంబంధించి శ్రీ టి. పురుషోత్తమరావు నిన్న చేసిన ఆరోపణను ఆర్థికమంత్రి ఖండించారని స్పీకరు శ్రీ బి. వి. సుబ్బారెడ్డి అన్నారు. ఆ ఆరోపణను శ్రీ పురుషోత్తమరావు నిరాకరించారు గనుక తాను రికార్డులను సభకు నివేదిస్తానని ఆయన తెలిపారు. రికార్డులో నుంచి తత్సంబంధమైన భాగాలను స్పీకరు చదివారు. వరంగల్లు కుంభకోణానికి సంబంధించి శ్రీ పురుషోత్తమరావు ప్రస్తావించిన విషయం రికార్డులో ఉంది.

ప్రధానిని, ఆర్థిక మంత్రిని తాను అగౌరవపరుస్తున్నట్లు అర్థంకావని, ఆ విషయాన్ని అంతటితో ముగించవలసిందిగా అంగీకరించినట్లు శ్రీ పురుషోత్తమరావు చెప్పిన విషయాన్ని శ్రీ రాజారాం పేర్కొన్నారు. తిరిగి ఆ విషయాన్ని స్పీకరు ప్రస్తావించినందుకు ఆయన ఆశ్చర్యాన్ని ప్రకటించారు.

రికార్డులు పరిశీలిస్తానన్నపుడు ఎవరూ అభ్యంతరం పెట్టలేదని స్పీకరు అన్నారు.

శ్రీ పురుషోత్తమరావు అలాంటి ఆరోపణ చేయటం దానిని ఉపసంహరించుకోవాలని సూచించడం దురదృష్టకరమైన విషయమని శ్రీయుతులు వి. వి. కె. రావు, [illegible] స్పీకరు పరిశీలనకు అభ్యంతరాన్ని తెలిపారు. సభ్యులు ఆరోపణలు చేయవచ్చునా? లేదా? అని తెలుసుకోగోరుతున్నాం. అలాంటి అంశాలు విడిస్తే [illegible] కష్టమవుతుంది అని వారు అన్నారు.

ఆరోపణలు చేయడానికి సభ్యులకు హక్కున్నది. అయితే వ్యక్తిగతంగా ఆరోపణలు చేయదలచుకున్నా సభలో లేనపుడు చేయటం మంచిది కాదని మాత్రమే సలహా ఇచ్చాను. ఆరోపణను ఉపసంహరించుకొనే విషయం సభ్యుల ఇష్టాయిష్టాలపై ఆధారపడి ఉంటుందని స్పీకరు అన్నారు.

అనితరువాత శ్రీ పురుషోత్తమరావు సాధారణ ప్రకటన చేస్తూ [illegible] దానిని ప్రస్తావించాలని శ్రీ రాజారాం అన్నారు. తన ప్రకటన ఉద్దేశ్యం ప్రధానిని అగౌరవపరచటం కాదని, తాను చెప్పినదానికి తాను కట్టుబడి ఉంటానని శ్రీ పురుషోత్తమరావు అన్నారు.

రికార్డు చదవటానికి శ్రీ అచ్యుతరెడ్డి స్పీకరు అధ్యక్షతను తెలుపుతూ ఏ నిబంధన క్రింద రికార్డు చదివారో తెలుపవలసిందిగా కోరారు.

నిన్న సభలో శ్రీ అచ్యుతరెడ్డి సభకు హాజరై ఉండవచ్చు. శ్రీ పురుషోత్తమరావు ఒక ప్రత్యేకమైన ప్రకటన చేశారా? లేదా? అనే విషయమై సందేహంరాగా తాను [illegible] రికార్డు చదివానని స్పీకరు తెలిపారు.

స్పీకరు చదివిన భాగాలు సందర్భాన్ని అనుసరించి లేవని, తప్పుడు అభిప్రాయాన్ని కలుగజేయవచ్చునని శ్రీ రాజారాం అనగా సభ్యులు కోరితే మొత్తం ప్రసంగాన్ని చదువుతానని స్పీకరు తెలిపారు.

ప్రధాని సలహాకు ఆర్థికమంత్రి వార్త కట్టుబడి ఉంటారా? లేదా అని తెలుసుకోగోరుతున్నానని శ్రీ మదన్‌మోహన్ అన్నారు.

సమాధానం ఏమైనా చెబుతారా? అని ముఖ్యమంత్రిని స్పీకరు అడిగారు.

ప్రజాసమితి విశిష్టత ఏమిటో తాను తెలుసుకోగోరుతున్నానని ముఖ్యమంత్రి అన్నారు. సమగ్ర పథకంలోని అంశాలేమిటో చెబితే ఓపికగా వినడానికి సిద్ధంగా ఉన్నానని చెప్పారు. అసంగతమైన ప్రశ్నలకు సమాధానం చెప్పటానికి తాను సుముఖంగా లేనని ఆయన చెప్పారు.

సహాయ కార్యక్రమాలకు అమెరికా సహాయం

ఐ. రా. స., ఆగస్టు 10

ఐక్యరాజ్యసమితి సహాయ కార్యక్రమాల కొరకు అమెరికా విదేశాంగ మంత్రి విలియం రోజర్సు నిన్న రు. 75 లక్షల చెక్కును ఐరాస ప్రధాన కార్యదర్శి ఉథాంట్‌కు అందచేశారు.

రోజర్సు నిన్న ఒకటిన్నర గంటసేపు ఉథాంట్‌తో చర్చలు జరిపినప్పుడు ఈ చెక్కును అందచేసినారని విదేశాంగశాఖ ప్రతినిధి అన్నారు. సహాయ కార్యక్రమాలకొరకు మరో రు. 75 లక్షలు సహాయం చేసేందుకు అమెరికా సిద్ధంగా వున్నదని రోజర్సు ఉథాంట్‌కు తెలిపారని ప్రతినిధి అన్నారు.

తూర్పు బెంగాల్ ప్రజల సహాయ కార్యక్రమాలకొరకు మొత్తం డబ్బును వినియోగిస్తారు.

మైత్రీ ఒప్పందంపై పాక్ రేడియో ప్రచారం

న్యూఢిల్లీ, ఆగస్టు 9

భారత్-సోవియట్ ఒప్పందాన్ని పాకిస్తాన్ రేడియో విస్తృతంగా ప్రచారం చేసింది.

అయితే ప్రముఖంగా [illegible] పాక్ రేడియో ప్రాముఖ్యతనివ్వ [illegible] ప్రచారం [illegible].

కరాచీలోని పాకిస్తాన్ విదేశాంగ శాఖ ఒప్పందంపై వ్యాఖ్యను నిరాకరించింది. ఒప్పందాన్ని ప్రభుత్వం పరిశీలించవలసి వున్నదని అధికారులు పేర్కొన్నారు.

ఒప్పందంపై [illegible] రేడియో [illegible] ప్రకటన చేయలేదు.

[illegible] రేడియో ఒప్పందం వార్తాంశాన్ని [illegible] విస్తృతంగా ప్రచారం చేసింది. [illegible] నుంచి [illegible] అమెరికా రేడియో ప్రచారం చేసింది.

బి. బి. సి. కొన్ని ప్రధానాంశాల మొదటి వార్తగా ఒప్పందాన్ని ప్రకటించింది. గార్డియన్ పత్రిక విలేకరి వ్యాఖ్యానిస్తూ ఒప్పందాన్ని [illegible] భావిస్తున్నారని పేర్కొన్నాడు.

విజయవాడ రాజకుమారి మరియు
ఆంధ్రప్రదేశ్ అన్ని ముఖ్య కేంద్రములలో
13-8-71 ఉదయం ఆటతో ప్రారంభం

అపూర్వమైన కథ
క్రైం! సస్పెన్స్!
థ్రిల్లింగ్ డ్రామా
కేశినేని మోహన్
బంగారు కుటుంబం
దర్శకత్వం. కె. ఎస్. ఆర్. దాస్
నిర్మాతలు కె. దశరథరామానాయుడు కె. ప్రభాకరనాయుడు
అంజలి.గుమ్మడి.కృష్ణ.రామకృష్ణ.విజయనిర్మల.రాజశ్రీ.ప్రభాకరరెడ్డి.రాజ్‌బాబు.

70 వ రోజు
అన్నపూర్ణ ఆర్ట్ పిక్చర్స్
అమాయకురాలు
నిర్మాత: D. మధుసూదనరావు B A, దర్శకుడు V మధుసూదనరావు
సంగీతం రాజేశ్వరరావు
అన్నపూర్ణ ఫిలింస్ రిలీజ్
NVKR


నేడే చూడండి!
ప్రతి హృదయమూ స్రవించేలా,
ప్రతి మనసు కరిగేలా,
ప్రతి తనువు పులకించేలా,
ప్రతి అణువు కదిలేలా తయారయిన
కరుణ రసాత్మక చిత్రం!
అన్ని తరహా ప్రేక్షకులను
మురిపించి, మైమరపించేందుకు
ఆంధ్ర దేశం అంతటా
నేడే బ్రహ్మాండమైన విడుదల!
సాగర్ ఫిలింస్ వారి
భాగ్యవంతుడు
నిర్మాత: Ch. సీతారామరాజు దర్శకత్వం: C.S. రావు, B.A.(Litt)
సంగీతం: T.V. రాజు, రచన: సముద్రాల, పాటలు: C. నారాయణరెడ్డి,
కొసరాజు, కెమెరా: వి. సత్యనారాయణ, కళ: కళాధర్, కూర్పు: M. బాబు
నృత్యం: చిన్ని-సంపత్, K. ఎ. రెడ్డి, D. వేణుగోపాల్.
ఆంధ్ర-సీడెడ్: విజయ కంబైన్స్ నైజాం: ఉషా ఫిలింస్
VIJAYA

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరఫున ప్రింటర్ అండ్ పబ్లిషర్, టి. వెంకటేశ్వరరావు. ఎడిటర్: వేములపల్లి శ్రీకృష్ణ. ముద్రణ: స్వతంత్ర ఆర్టు ప్రింటర్సు. విజయవాడ-4. R. No. 1138/57